IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com
http://www.suryavastavam.in

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

మంగళవారం | 02 జూలై 2024 | తిరుపతి

సంపుటి 1 | సంచిక 28
పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Tirupati, Guntur, Nellore, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



బాబు చేతుల మీదుగా మొదటి పెన్షన్ తీసుకున్న పర్వీన్

# పార్లమెంట్‌లో నిప్పులు చెరిగిన రాహుల్..

- మోడీమార్కు 'హిందుత్వ' ముసుగుపై ముప్పేట దాడి ..
- రాహుల్ ధాటికి విస్తుపోయిన మోడీ..



(సూర్యవాస్తవం-ఢిల్లీ ప్రతినిధి) : పార్లమెంట్ వర్షాకాల సమావేశం సోమవారం దద్దరిల్లింది.. విపక్ష నేత రాహుల్ గాంధీ విద్వేష భావజాలంపై నిప్పులు చెరిగారు. నేరుగా ప్రధాని నరేంద్రమోడీని లక్ష్యంగా చేసుకొని విమర్శనాస్త్రాలు సంధించారు.. బీజేపీ ప్రభుత్వం గత పదేళ్లుగా దేశం లో విచ్ఛిన్న కర, విద్వేష, విధ్వంసం రాజకీయాలు కొనసాగిస్తుందని ధ్వజమెత్తారు.. మోడీ వల్లిస్తున్న హిందూ పదానికి.. దేశంలోని హిందువులకు ఏ మాత్రం సంబంధం లేదని, హిందూ ధర్మం ప్రేమ, శాంతి, సహనం ప్రబోధిస్తుందని వక్కాణించారు. మానవ సమాజానికి శివతత్త్వం అద్వితీయమైన సందేశాన్ని 2లో

# రాజ్యసభలో ధ్వజమెత్తిన ఖర్గే



ఢిల్లీ, సూర్య వాస్తవం: ప్రధాని నరేంద్ర మోడీ ఒకప్పుడు పొత్తులను అపహాస్యం చేశారని, ఇప్పుడు అదే పొత్తులపైనే ఆధారపడ్డారని ఎఐసిసి ప్రెసిడెంట్, ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే చురకలంటించారు. రాజ్యసభలో ప్రెసిడెంట్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ఖర్గే మాట్లాడారు. మోడీ రాసుకున్న కథలో అన్ని లీకేజీలే ఉన్నాయని, నీట్ యూజీ లీక్ చేశారని, నీట్ పిజి రద్దు చేశారని, అయోధ్య రామాలయం పైకప్పు నుంచి వర్షపు నీరు లీక్ అయ్యిందని దుయ్యబట్టారు. ఏటా 20 లక్షల ఉద్యోగాల మాట హామీ ఏమైందని, మోడీ ఎన్నికల ప్రచారంలో అబద్ధాలు చెప్పడంతో పాటు కుల, మత, భాషా పరంగా ప్రజలను రెచ్చగొట్టారని ధ్వజమెత్తారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు 200కు పైగా ప్రసంగాలు ఇచ్చారని, మోడీ 117 ఎన్నికల ప్రచార సభలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని, కానీ ఇసి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పార్లమెంటు ఎన్నికల ముందు విపక్షాల అకౌంట్లు ఫ్రీజ్ చేశారని, విపక్షాల ప్రచారాన్ని ఎన్నో రకాలుగా అడ్డుకున్నారని, విపక్షాలను అణగదొక్కడం మోడీకి అలవాటుగా మారిందని ఖర్గే మండిపడ్డారు. చందా దేవో.. దందా ఖరో మోడీ సర్కార్ నినాదంగా మారిందని, ఇడి, సిబిఐ, ఐటిని ఇష్టం వచ్చినట్టు కేంద్ర ప్రభుత్వం వాడుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వాలు పడగొట్టడం నేతలను కొనడంకామన్‌గా 2లో

# ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికే సంక్షేమం పథకాలు

## – పెనుమాక పింఛన్ల పంపిణిలో సిఎం చంద్రబాబు





అమరావతి జూలై 1 (సూర్య వాస్తవం) : : సంక్షేమం అనేది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు తొలి అడుగు పడిందన్నారు. మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలో పింఛన్లను సిఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం మసీదు సెంటర్‌లో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో గ్రామస్థులు, లబ్ధిదారులతో చంద్రబాబు ముచ్చటించారు. కొత్త ప్రభుత్వంలో 2లో




# ఉద్యోగుల జీతాలు పడ్డాయోచ్

అమరావతీ, సూర్య వాస్తవం : ఒకటో తేదీ వచ్చిందంటే చాలు ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులుజీతాల కోసం ఎదురు చూపులు చూసేవారు. జీతాలు ఎప్పుడు పడతాయో అంటూ పడిగాపులు కాసేవారు.ఎంతగా ఎదురు చూసినప్పటికీ వారికి నిరాశే ఎదురయ్యేది. గత నాలుగున్నరేళ్లుగా ఉద్యోగులు ఇదే పరిస్థితిని చవిచూశారు. అయితే వ్యవస్థలను గాడిన పెట్టడంపై దృష్టిసారించిన సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఏపీ ఉద్యోగులకు ఉపశమనం కల్పించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంపై చంద్రబాబు దృష్టి సారించారు. అందులో భాగంగా 1న తారీఖున జీతాలు పడతాయా? లేదా? అనే సందేహాలన్నింటికి కూడా సీఎం చెక్ పెట్టేశారు. మొత్తానికి సరిగ్గా ఒకటో తేదీనే (జులై 1) ఉద్యోగుల అందరి ఖాతాల్లోకి జీతాలు జమ కావడంతో ఆశ్చర్యపోవడం ఉద్యోగుల వంతైంది. దాదాపు నాలుగున్నర సంవత్సరాల తర్వాత ఒకటో తేదీన జీతాలు పడ్డాయి. మధ్యాహ్నం 12 గంటల నుంచి అకౌంట్లలో శాలరీలు జమ అయ్యాయి. రిజర్వ్ బ్యాంకు నుంచి బ్యాచ్ నెంబర్ల వారీగా జీతాలు పడుతుండటంతో ఉద్యోగులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో నెలల తర్వాత ఒకటో తేదీనే జీతాలు జమ అయినట్లు మొబైల్స్‌కు బ్యాంక్ మెసేజ్‌లు వెళ్ళాయి.. ఇక సాయంత్రానికి పెన్షన్లు కూడా పూర్తి స్థాయిలో సోమవారం.సాయంత్రానికి పడతాయని అధికారులు తెలియచేసారు. . ఇప్పటికే సీఎఫ్.ఎం.యస్‌లో గ్రీన్ ఛానల్‌లో పెన్షన్ బిల్లులు పెట్టారు. నెలకు ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల కోసం రూ.5500 కోట్ల రూపాయలు నిధులు కావాల్సి ఉంటుందని. ఈ మొత్తం లేక నాలుగున్నర సంవత్సరాల నుంచి ఉద్యోగులను వైసీపీ ప్రభుత్వం ముప్పు తిప్పులు పెట్టిన పరిస్థితి. 2లో

# పూర్తి స్థాయిలో పని చేస్తా- పవన్



కాకినాడ,జూలై 1 (సూర్య వాస్తవం) :తాను పూర్తి జీతం తీసుకుని పని చేద్దామనుకున్నానని.. కానీ పంచాయతీ రాజ్ శాఖలో నిధుల్లేవు. ఎన్ని రూ.వేల కోట్ల అప్పులు ఉన్నాయో తెలియడం లేదని అందుకే జీతం వదిలేస్తున్నానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలులో సోమవారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. 'పిఠాపురం ప్రజలకు కృతజ్ఞతలు ఎలా చెప్పాలా అని అనుకున్నాను. ఈ విధంగా చెప్పినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. తాను తీసుకున్న శాఖలు చాలా కీలకమైనవని.. వాటిని అర్థం చేసుకోడానికి సమయం పట్టిందన్నారు. తక్కువ చెప్పి ఎక్కువ పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా చెప్పారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన తరువాత డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కళ్యాణ్ తాను పోటీ చేసిన పిఠాపురం నియోజకవర్గానికి తొలిసారి వచ్చారు. జూలై 1 సందర్భంగా వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్ పంపిణీ చేసేందుకు పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలు గ్రామానికి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు స్వయంగా తన చేతుల మీదుగా పెన్షన్ డబ్బులు రూ. 7 అందజేశారు. అనంతరం అక్కడి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు.అత్యంత వెనుకబడ్డ వాళ్ళు ఉన్నారంటే దివ్యంగులేనని గతంలో సీఎం చంద్రబాబు కూడా చెప్పారన్నారు. అందుకే వారికి ఈ ప్రభుత్వం పెన్షన్ పెంచిందని చెప్పారు. పంచాయితీ రాజ్ లెక్కలు చూస్తుంటే.. ఎటు వెళ్ళాయెూ అర్థం కావట్లేదని గతపాలకులకు 2లో

## 4న ఢిల్లీ పర్యటనకు సీఎం చంద్రబాబు

అమరావతీ, సూర్య వాస్తవం : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు జులై 4న ఢిల్లీకి వెళ్లనున్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఆయన హస్తి న పర్యటనకు వెళ్తున్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు నేతలతో భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. కేంద్రం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్‌లో ఏపీకి కేటా యింపులు, కేంద్ర పథకాల ద్వారా రాష్ట్రానికి గతంలో రావాల్సిన నిధులు, కొత్తగా తెచ్చుకోవాల్సిన పథకాలపై నిర్మలా సీతారామన్‌తో చర్చించే అవకా శం ఉంది. గత ప్రభుత్వం తీసుకున్న అప్పుల నుంచి తేరుకొనేందుకు కేంద్రం నుంచి అవసరమైన మద్దతును కోరడంతో పాటు రాష్ట్రానికి విరివిగా నిధులు అందించి అమరావతి, పోలవరం నిర్మాణానికి పూర్తి స్థాయిలో సహకరించాలని కోరనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా సీఎం అయ్యాక తొలిసారి వెళ్తున్నందున ప్రధాని నరేంద్ర మోదీని సైతం కలిసే అవకాశం కూడా ఉన్నట్లు పార్టీ వర్గాల సమాచారం.

# రాహుల్ దాడి భాజపాపై మాత్రమే : ప్రియాంక గాంధీ



న్యూఢిల్లీ జూలై 1 (సూర్య వాస్తవం) : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభలో హిందువులను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారని భాజపా ఆరోపించింది. రాహుల్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. దీనిపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందిస్తూ రాహుల్‌కు మద్దతుగా నిలిచారు. తన సోదరుడు రాహుల్ గాంధీ ఎప్పుడూ హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడరని, ఆ విషయాన్ని సభలో రాహుల్ స్పష్టంగా తెలియజేశారన్నారు. లోక్‌సభలో కేవలం భాజపా గురించి, ఆ పార్టీ నాయకుల గురించి మాట్లాడారని ఆమె పేర్కొన్నారు. సోమవారం జరిగిన లోక్‌సభలో రాహుల్ కొన్ని మతపరమైన ఫొటోలను చూపించారు. దీనిపై అధికార పక్షం నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. సభలో ఇలాంటి మతపరమైన ఫొటోల ప్రదర్శనకు నిబంధనలు అంగీకరించవని స్పీకర్ ఓం బిర్లా వారించారు. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలగజేసుకుని రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. హిందువులను హింసావాదులుగా రాహుల్ పేర్కొనడం ఆమోదనీయం కాదని దుయ్యబట్టారు. అయితే.. తాను భాజపాను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశానని.. ఆ పార్టీ, ఆర్ఎస్ఎస్‌లే మొత్తం హిందూ సమాజం కాదని రాహుల్ తెలిపారు.

# తస్మాత్ జాగ్రత్త

## సైబర్ నేరాల బారినపడకుండా మిమ్మల్ని మీరు కాపాడుకోండి



రోజుకో నూతన ఆవిష్కరణలు జరుగుతున్నా ఈ ప్రపంచంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. అత్యాధునిక సాంకేతికత మనిషికి ఎంత సౌలభ్యాన్ని అందిస్తోందో.. అంతే స్థాయిలో ప్రమాదాన్ని ముంగిట ఉంచుతోంది. మనం ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా కుచ్చుటోపీ పడటం ఖాయం. మోసం ఏవిధంగా జరుగుతుందో.. అది జరిగే వరకూ అర్థంకానీ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పుడు కొత్తగా ఏకంగా ఎయిర్ పోర్టు నెట్ వర్క్ లలోనే పెద్ద స్కామ్ ఒకటి వెలుగుచూసింది. ఆస్ట్రేలియాలోని ఎయిర్ పోర్టుల్లో ఒక ఫేక్ వైఫై తో ఓ వ్యక్తి మోసానికి పాల్పడిన వైనం తెలుసుకుందాం. పశ్చిమ ఆస్ట్రేలియాకు చెందిన 42 ఏళ్ల వ్యక్తి విమానాశ్రయాలు, దేశీయ విమానాల్లో మోసపూరిత వైఫై నెట్‌వర్క్‌లను ఏర్పాటు చేశారనే ఆరోపణలపై ఆస్ట్రేలియా పోలీసులు అభియోగాలు మోపారు. ఆస్ట్రేలియన్ ఫెడరల్ పోలీస్ (ఏఎఫ్పీ) ఈ మోసపూరిత నెట్‌వర్క్‌లు అప్రమత్తంగా లేని పర్యాటకుల నుంచి వ్యక్తిగత సమాచారాన్ని పొందడం కోసం నిజమైన నెట్‌వర్క్‌లు వలె నటించాయని పేర్కొంది. సైబర్ క్రైమ్‌కు సంబంధించిన తొమ్మిది ఆరోపణలను ఆ వ్యక్తిపై మోపారు. ఆస్ట్రేలియాలోని ఓ వార్త పత్రిక కథనం ప్రకారం.. ఆ 42 ఏళ్ల వ్యక్తి, పెర్త్, మెల్‌బోర్న్, అడిలైడ్‌లోని విమానాశ్రయాలతో సహా అనేక ప్రదేశాలలో, దేశీయ విమానాలలో చట్టబద్ధమైన వై-ఫైఫై నెట్‌వర్క్‌ల "ఈవిల్ ట్విన్" కాపీలను రూపొందించడానికి పరికరాన్ని ఉపయోగించినట్లు పోలీసులు ఆరోపిస్తున్నారు. వినియోగదారులు తమ పరికరాలను నెట్‌వర్క్‌లకు కనెక్ట్ చేయడానికి ప్రయత్నించినప్పుడు, వారు నకిలీ వెబ్ పేజీలోకి ఎంటర్ అవుతారు. అక్కడ వారి ఈ-మెయిల్ లేదా సోషల్ మీడియా లాగిన్‌లను ఉపయోగించి సైన్ ఇన్ చేయాల్సి వచ్చింది. అలా చేసిన వారికి పూర్తి వివరాలను నెట్ వర్క్ సేవ్ చేస్తున్నట్లు గుర్తించారు. వ్యక్తుల ఆన్‌లైన్ కమ్యూనికేషన్‌లు, స్టోర్ చేసిన చిత్రాలు, వీడియోలు లేదా బ్యాంక్ వివరాలతో సహా వ్యక్తిగత సమాచారాన్ని యాక్సెస్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. గత ఏప్రిల్లో ఓ దేశీయ విమానంలో అనుమానాస్పద వై-ఫై నెట్‌వర్క్‌ను దాని ఉద్యోగులు గుర్తించడంతో తొలిసారి ఈ స్కామ్ వెలుగుచూసిందని పోలీసులు తెలిపారు. విమానాశ్రయాలలోనే కాదు, ప్రతీ రోజూ మనం వెళ్లే నెట్ సెంటర్ కానీ, ఏవైనా సాఫ్ట్వేర్ ఆఫీస్ లు, అన్నిటిలో వైఫై వినియోగం తప్పనిసరి. పని చేసే చోట్ల పని తప్ప, వ్యక్తిగత , రహస్య పనులకోసం వివిధ వెబ్సైట్లు ఓపెన్ చేయడం వలన వేరే వారు మనల్ని బెదిరించే పరిస్తితులను మనమే కల్పిస్తున్నాం. కాబట్టి ఉచితం గా వస్తుందని, ఆలోచించకుండా, ఎక్కడబడితే అక్కడ వైఫై వాడకుండా ఉంటే మనం సేఫ్ గా ఉన్నట్లే.

# భారత్ వెలిగిపోతోందా ? లేదు, ఇదిగో మన ప్రోగ్రెస్ కార్డు

న్యూఢిల్లీ జూలై 1 (సూర్య వాస్తవం) : చెబుతున్నట్లుగా భారతదేశం ఈరోజు మునుపెన్నడూ లేనంతగా వెలిగిపోతున్న మాట నిజమేనా ? ప్రపంచ దేశాలకు భారత్ ఒక రోల్ మోడల్ గా ఉన్నదా ? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే, వివిధ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సంస్థలు, వివిధ అంశాలలో తయారు చేసే వివిధ రకాల సూచీలను, ర్యాంకులను పరిశీలించాలి. దేశమంటే మట్టి కాదు మనుషులు అన్న గురజాడ సూక్తి ప్రకారం,ఒక దేశపు సమగ్ర అభివృద్ధి అంటే ఆ దేశ ప్రజల జీవన ప్రమాణాలలో, వారి స్థితి గతుల్లో, వారు అనుభవించే స్వేచ్ఛలో, సామాజిక గణాంకాల్లో, ఆర్థిక పరిస్థితుల్లో, వారు పొందే సూపరిపాలనలో అభివృద్ధిగా ఉంటుంది. మరి అటువంటి అంశాల్లో మన దేశం పరిస్థితి, మన దేశ ప్రజల పరిస్థితి ఎలా ఉందో ఒక పరిశీలన చేద్దాం. ఇటీవల మన ప్రధాని, తరచుగా వినిపిస్తున్న మాట "భారతదేశం ప్రపంచపు 3 వ అతిపెద్ద ఆర్థిక శక్తి కాబోతోంది". అవును జీడీపీ పరంగా 189 దేశాల్లో మనది 3వ స్థానం. కానీ జీడీపీ పరంగా మన దేశం ఈ 189 దేశాల్లో 140వ స్థానంలో ఉంది. ఇది అత్యంత తీవ్రంగా పెరుగుతున్న ఆర్థిక అసమానతలను సూచిస్తోంది. ఈదేశపు బడా కార్పొరేట్లను ప్రపంచ కుబేరులుగానూ, ఈ దేశ పేద,మధ్యతరగతి ప్రజనీకాన్ని కటిక దారిద్ర్యం లోకి నెట్టే విధంగానూ పాలకుల విధానాలున్నాయి అన్నమాట. ఆర్థిక స్వాతంత్ర్యం లో 178 దేశాల్లో 123వ స్థానం, హ్యూమన్ కాపిటల్ ఇండెక్స్(మానవ వనరుల వినియోగం) లో 152 దేశాలకు గాను 115 వ స్థానం లో ఉండడం, ఉద్యోగ కల్పనలో 47 దేశాల్లో 42వ స్థానం లోను, ప్రజలపై ఉన్న అప్పుల భారం లో 189 దేశాలకు గాను 82వ స్థానం లోను, కనీస వేతనాల అమలు లో 156 దేశాలలో 64వ స్థానం లోను, మరీ ముఖ్యంగా గ్లోబల్ స్లేవరీ ఇండెక్స్ లో 167 దేశాల్లో 4వ స్థానం లో ఉండడం పై విషయాన్నే ధ్రువీకరిస్తున్నాయి. పాలకుల స్వభావం ఆ ప్రభుత్వ ప్రాధామ్యాలలో స్పష్టంగా కనిపిస్తుంది . గ్లోబల్ హంగర్ ఇండెక్స్ లో 107 దేశాలకు గాను 94వ స్థానం లోనూ,తలసరి ఆరోగ్య వ్యయం అనే అంశం లో 190 దేశాలకు గాను 141 వ స్థానం లోనూ, ఎడ్యుకేషన్ ఇండెక్స్ లో 191 దేశాలకు గాను 145 వ స్థానం లో ఉండగా మిలిటరీ వ్యయంలో 186 దేశాలకు గాను 3వ స్థానంలో ఉండడం ఈ పాలకుల విధానాల్లో డొల్లతనాన్ని, సామ్రాజ్యవాద దేశాల ఆయుధ తయారీ కంపెనీలకు లొంగుబాటును, పొరుగు సరిహద్దు దేశాలతో చెడిపోతున్న సత్సంబంధాలను సూచిస్తోంది. పాలకుల విధానాలే ప్రజల జీవన ప్రమాణాలను నిర్ధారిస్తాయి . ప్రపంచ ఆయుష్షు సూచి లో195 దేశాలకు గాను 125 వ స్థానం లో ఉండగా, ప్రపంచ మానవాభివృద్ధి సూచిలో 189 దేశాలకు గాను 131 వ స్థానం లో ఉండడం, సాంఘికాభివృద్ధి సూచి లో 128 దేశాలకు గాను 117 వ స్థానం లో ఉండడం,గ్లోబల్ యూత్ డెవలప్మెంట్ ఇండెక్స్ లో 183 దేశాలకు గాను 134 వ స్థానం లో ఉండడం,నవజాత శిశుమరణాల్లో 223 దేశాలకు గాను 113 వ స్థానంలో ఉండడం, లింగ తారతమ్యంలో 144 దేశాలకు గాను 108 వ స్థానంలో ఉండగా, లింగ వివక్షలో 188 దేశాలకు గాను 76 వ స్థానం లో ఉండడం, ఇళ్ళు లేని వారి విషయం లో 52 దేశాలకు గాను 8 వ స్థానం లో ఉండగా, పట్టణీకరణలో 199 దేశాలకు గాను 161 వ స్థానం లో ఉండడం,క్వాలిటీ ఆఫ్ లైఫ్ ఇండెక్స్ లో 56 దేశాలకు గాను 43 వ స్థానం లో ఉండడం,క్వాలిటీ ఆఫ్ ఎయిర్ ఇండెక్స్ లో 92 దేశాలకు గాను 84 వ స్థానం లో ఉండడం పాలకుల వినాశకర విధానాలను సూచిస్తోంది. 5జీ యుగం లోకి తీసుకెళ్తున్నాము, అందరికీ ఇంటర్నెట్ విస్తరించాము అని బాజాలు కొట్టుకుంటున్న మన దేశంలో, జనాభా లో ఇంటర్నెట్ వాడే వారి శాతం ప్రకారం ప్రపంచం లో గల 228 దేశాల్లో 141వ స్థానం లోనీ, అలాగే ఇంటర్నెట్ స్పీడ్ లో 149 దేశాలకు గాను 89 వ స్థానం లో ఉండడం దయనీయమైన వాస్తవాన్ని తెలియజేస్తోంది. ప్రపంచ సంతోష సూచి లో 156 దేశాలకు గాను 137 వ స్థానంలో ఉన్న మన దేశం,ప్రపంచ శాంతి సూచి లో 163 దేశాలకు గాను 139 వ స్థానం లో ఉండగా,ఉద్దేశపూర్వక జనహనన కేసుల్లో 219 దేశాలకు గాను 2 వ స్థానం లో ఉండడం,ట్రాఫిక్ ప్రమాదాల వలన జరిగే మరణాల్లో 180 దేశాలకు గాను 2 వ స్థానంలో ఉండడం, ఆత్మహత్యల రేటు లో 176 దేశాలకు గాను 19 వ స్థానం లో ఉండడం ఆందోళనకరం. "ఎక్కడ పుడితే బావుంటుంది" అనే అంశం మీద 80 దేశాల పౌరులపై చేసిన విశ్లేషణ లో మన దేశానికీ 72వ ప్రాధాన్యత లభించింది. ప్రజా శ్రేయస్సు సూచి లో 149 దేశాలకు గాను 101 వ స్థానం లో ఉండడం,ప్రజాస్వామ్య సూచి లో 112 దేశాలకు గాను 65 వ స్థానంలో ఉండడం,చట్టబద్ధ పాలన సూచి లో 113 దేశాలకు గాను 68 వ స్థానంలో ఉండడం,పత్రికా స్వేచ్ఛ లో 180 దేశాలకు గాను 148 వ స్థానం లో ఉండడం, పాలకుల ఫాసిస్ట్ పోకడలను, నిరంకుశ విధానాలను ప్రతిబింబిస్తోంది.

# డాక్టర్ నాగేంద్ర ప్రసాద్, ఆడిటర్ ఖాజా హుస్సేన్‌లకు ఘన సన్మానం



కడప, సూర్య వాస్తవం బ్యూరో: కడప నగరంలోని జడ్పీ ఆఫీస్ దగ్గర ఉన్న నిహార్ స్కిల్ సెంటర్ లో మౌలానా ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ షబ్బీర్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, ఆడిటర్స్ డే ను పురస్కరించుకొని ప్రముఖ సీనియర్ వైద్యులు, రాష్ట్ర ఇండియన్ పీడియాట్రిక్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ కే నాగేంద్రప్రసాద్, కడప చార్టెడ్ అకౌంటెంట్ బ్రాంచ్ మాజీ చైర్మన్, సికాస మాజీ చైర్మన్ ఆడిటర్ సి ఏ కె ఖాజా హుస్సేన్ లను ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ప్రెసిడెంట్ పాలెంపల్లి జయభారత్ రెడ్డి, జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు టి నరసింహమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ డాక్టర్లు అందిస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమన్నారు. అలాగే ఆడిటర్లు అందిస్తున్న సేవలు కూడా ఎంతో అభినందనీయమన్నారు. డాక్టర్ కె నాగేంద్రప్రసాద్ గత 32 సంవత్సరాల నుండి వైద్య వృత్తిలో సేవలందిస్తూ, జిల్లా నుండే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా డాక్టర్ గా అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఆడిటర్ సిఏకే ఖాజా హుస్సేన్ గత 20 సంవత్సరాలుగా ఆడిట్ ద్వారా సేవలందించడం అభినందనీయమన్నారు. డాక్టర్ కె నాగేంద్ర ప్రసాద్ డాక్టర్స్ డే గురించి పలు సందేశాలు ఇచ్చారు. ఆడిటర్ సి ఏ కే ఖాజా హుస్సేన్ ఆడిట్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిహార్ మల్టీ స్కిల్ మేనేజింగ్ పార్ట్నర్ షేక్ ముజీబ్, డాక్టర్ స్వర్ణలత, సొసైటీ సభ్యులు సిద్ధిక్ అలీ, సయ్యద్ సుల్తాన్ సలావుద్దీన్, నిహార్ స్టాఫ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి సంక్షేమం... సామాజిక భద్రతకే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు




లక్కిరెడ్డిపల్లె సూర్య వాస్తవం న్యూస్ : పేదవారి సంక్షేమం,సామాజిక భద్రత కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందిస్తోందని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు.సోమవారం లక్కిరెడ్డిపల్లె మండలం అనంతపురం గ్రామం ఈడిగపల్లిలో లబ్ధిదారుల ఇంటి వద్ద జరుగుతున్న రూ.7 వేల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ యం.అభిషిక్త్ కిషోర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆ గ్రామంలో ఉన్న పింఛను దారులు ఎంతమంది, ఇప్పటివరకు ఎంతమందికి పంపిణీ చేశారు, రసీదు తీసుకుంటున్నారా, పంపిణీలో లబ్ధిదారుల ఐరీష్ లేదా వేలిముద్రలు బాగా పడుతున్నాయా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా కింద జూలై నెల పింఛను రూ. 4వేలు, ఏప్రిల్, మే, జూన్ నెల పింఛను పెంపు రూ. 3వేలు కలిపి మొత్తం రూ. 7వేలు పింఛను అందిందా అని ఆరా తీశారు.ఉదయం 6 గంటల నుంచే గ్రామంలో ఇళ్ల వద్దకు వచ్చి అధికారులు పింఛను అందిస్తున్నారని ఇచ్చిన మాట ప్రకారం నేడు పెంచిన పింఛన్ తో కలిపి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం పట్ల ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని లబ్ధిదారులు సంతోషంగా పేర్కొంటూ తమ హర్షాన్ని వెలిబుచ్చారు.ఈ సందర్భంగా గ్రామంలోని వి.జ్యోతికి వితంతు పెన్షన్, సి విశ్వనాథ్ కు వృద్యాప్య పింఛను కింద రూ. 7వేలు చొప్పున లబ్ధిదారులకు కలెక్టర్ స్వయంగా పింఛను అందజేశారు.ఇకపై ప్రతినెల రూ. 4వేలు పింఛను అందజేస్తారని... ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ, మండల ఇన్చార్జి మదన్ మోహన్, సచివాలయ మహిళా పోలీస్ రజని, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు



హైదరాబాద్ జూలై 1 (సూర్య వాస్తవం) : తెలుగు రాష్ట్రాల్లో సోమవారం బంగారం ధరలో ఎలాంటి మార్పులు చోటుచేసుకోలేదు. ఉదయం నమోదైన వివరాల ప్రకారం.. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణంలో 22క్యారట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,250కాగా.. 10గ్రాముల 24క్యారట్ల గోల్డ్ ధర రూ.72,280.గా ఉంది.

# నూతన పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే-కందికుంట



నల్లచెరువు (సూర్య వాస్తవం) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో వృద్ధాప్య, వికలాంగ, వితంతు పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో చెప్పిన విధంగా 4000రూపాయల తో పాటు గత మూడు నెలల కాలంలో నెలకు 1000 చొప్పున మొత్తం 7000 రూపాయలను వృద్ధులకు అందజేయడం అటు లబ్ధిదారులలోను ఇటు ప్రజా ప్రతినిధులలోను ఆనందం వ్యక్తమవుతుందన్నారు నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగా సుభిక్షంగా ఉంటుందని దేశంలోనే ఆదర్శప్రాయంగా ఆంధ్ర రాష్ట్రాన్ని తీర్చిదిద్దడంలో చంద్రబాబు అలుపెరగని శ్రామికుడిలా కృషి చేస్తారని ముఖ్యంగా అమరావతిని పూర్తిచేసి దేశంలోనే ఆదర్శ రాజధానిగా తీర్చుదిద్దుతారని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజశేఖర్, నాగభూషణం నాయుడు, దాదం శివారెడ్డి, అబ్దుల్ ఖాదర్, తాటిచెర్ల మహబూబ్ సాబ్, లతోపాటు పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు

# మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్ అనుమానాస్పద మృతి



నెల్లూరు సూర్య వాస్తవం :నెల్లూరు లోని ఏసీ సుబ్బారెడ్డి మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్ అనుమానా స్పద మృతి.. నాలుగో అంతస్తు పై నుంచి పడి జ్యోతి అనే ట్రైనీ డాక్టర్ మృతి. మేడపైన నుంచి ప్రమాద వశాత్తూ కింద పడిందా లేక ఇతర ఏదైనా కారణం వుందా అనే విషయాలు పోలీసు విచారణ లో తెలియాల్సి ఉంది. చేజర్ల మండలం చిత్తలూరు పిహెచ్ సి లో మెడికల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న డాక్టర్ జ్యోతి..మెడికల్ కాలేజీలో జరుగుతున్న క్యాన్సర్ ట్రైనింగ్ ప్రోగ్రాంకు వచ్చిన డాక్టర్..మధ్యాహ్నం సమయం లో జరిగిన ఘటన ..జిజిహెచ్ లో ఆర్థోపెడిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న మృతురాలి భర్త రవి బాబు... డాక్టర్ మృతి పై పోలీసులకు పిర్యాదు ఇచ్చిన ,జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య..

## పార్లమెంట్‌లో నిప్పులు చెరిగిన రాహుల్..

మొదటి పేజీ తరువాయి

ఇచ్చిందని, నిర్భయం, నిబ్బరం నేర్పిందని రాహుల్ స్పష్టంచేశారు.. 'డరో' మత్-డరావో మత్ అనేది శివ నినాదామని, భారతీయ సమాజానికి ఆ నినాదవే శ్రీరామ రక్ష అని రాహుల్ అన్నారు.. నిండు పార్లమెంట్ లో రాహుల్ నిప్పులు చెరుగుతుండగా.. ప్రధాని మోడీ జోక్యం చేసుకుంటూ - 'హిందూ' పదాన్ని వల్లించే ప్రయత్నం చేయగా ఆదిలోనే రాహుల్ అడ్డుకొని .. ప్రధాని మోడీ తో సహా ఆరెస్సెస్, బీజేపీలకు 'హిందూ' పదాన్ని వాడే అర్హత గాని, హిందువుల పక్షంగా మాట్లాడే హక్కు లేదని ధ్వజజమెత్తారు.. మోడీ తీరును రాహుల్ తనదయిన శైలిలో తూర్పారబట్టడం కాంగ్రెస్ ఎంపీలతో పాటు విపక్షా ఎంపీలో ఉత్సాహం నింపింది.. రాహుల్ ఏకధాటిగా మాట్లాడుతున్నంత సేపు విపక్షాల ఎంపీలు రాహుల్ ప్రసంగానికి మద్దతుగా పెద్దఎత్తున బల్లలు చారుస్తూ మద్దతు పలికారు. రాహుల్ ప్రసంగ ధాటికి పార్లమెంట్ దద్దరిల్లాగా.. అదే సమయంలో ప్రధాని మోడీ తనదైన శైలిలో స్పందించేందుకు ప్రయత్నించినా విపక్షాలు పెద్దఎత్తున నిరసనలు తెలపడంతో మోడీ ప్రసంగం ముందుకు సాగలేదు. పార్లమెంట్ లో ప్రధాని మోడీ, విపక్ష నేత రాహుల్ గాంధీ సంవాదం వీడియోలు దేశ వ్యాప్తంగా ప్రసార మాధ్యమాల్లో పెద్దఎత్తున ప్రసారమై, హిందూత్వంపై సరికొత్త చర్చకు తెరలేపాయి. రాహుల్ ప్రసంగం దేశవ్యాప్తంగా సామాజిక మాధ్యమాల్లో హల్చల్ చేసింది.

## రాజ్యసభలో ధ్వజమెత్తిన ఖర్గే

మారిందని, ప్రభుత్వాలను పడగొట్టడం ప్రజాస్వామ్యానికి అవమానం కాదా? అని ప్రశ్నించారు. మహారాష్ట్ర, గోవా, మణిపూర్‌లలో ప్రభుత్వాలను పడగొట్టారని, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని, కేజ్రీవాల్‌కు ఒక కేసులో బెయిల్ వస్తే మరో కేసులో అరెస్ట్ చేశారని, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని ధ్వజమెత్తారు.

## ఉద్యోగుల జీతాలు పడ్డాయోచ్

అయితే అధికారంలోకి వచ్చిన 17 రోజుల్లోనే ఆర్థిక శాఖపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టింది. సామాజిక భద్రతా పెన్షన్లకు రూ.4వేల కోట్లు సర్దుబాటు చేసింది. మరో వైపు ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు కూడా రేపటిలోగా ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. చంద్రబాబు ఆదేశాలతో ఒకటో తేదీ ఉదయం నుంచి జీతాలు చెల్లింపు ప్రారంభం అయ్యాయి. సరిగ్గా ఒకటో తేదీన జీతాలు పడటంతో ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికే సంక్షేమం పథకాలు

తొలుత పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టామని, సమాజమే దేవాలయం? ప్రజలే దేవుళ్లు అని దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ అనే వారని గుర్తు చేశారు. ఎన్‌టీఆర్ స్ఫూర్తితో తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఆంధ్ర ప్రజల ఆశీస్సుల తోనే నాలుగో సారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశానని చెప్పారు. దివ్యాంగులకు ఆరు వేల రూపాయల పింఛన్లు పెంచామని, వారికి చేయూతనివ్వడం సామాజిక బాధ్యత అని బాబు తెలిపారు. పేదల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడంతో పాటు ఆర్థిక అసమానతలు లేని సమాజం చూడాలన్నదే తన కోరిక అని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి శక్తి వస్తే ప్రజలకు మరింత తిరిగి ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని, ప్రజలు నిండు మనస్సు ఆశీర్వదించి తమ ప్రభుత్వానికి సహకరించాలని బాబు విజ్ఞప్తి చేశారు.

## పూర్తి స్థాయిలో పని చేస్తా- పవన్

చురకలు అంటించారు. రూ.600 కోట్లు ఖర్చు చేసి రుషికొండలో భవనాలు కట్టారని.. అదే డబ్బుతో ఎంతో అభివృద్ధి జరిగి ఉండేదని అన్నారు. ఇప్పుడు ఆ నిధులన్నీ బుడిదలో పోసిన పన్నీరు అయిందని విమర్శించారు. తన కార్యాలయంలోకి ఫర్నీచర్ ఇస్తాను అని అధికారులు చెబితే వద్దు నేనే కొనుకుంటాని చెప్పానన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com

అమరావతి
గుంటూరు, ఉమ్మడి కృష్ణా

# ఘనంగా డాక్టర్స్, చార్టెడ్ అకౌంటెంట్స్ డే వేడుకలు

జగ్గయ్యపేట, సూర్య వాస్తవం : ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం, సత్యసాయి సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీ సత్య సాయి సమితి లో ఆదివారం రాత్రి డాక్టర్స్ డే మరియు చార్టెడ్ అకౌంటెంట్స్ డే సందర్భంగా ఆర్యవైశ్య సి.ఎ. చలవాది సాయి సుస్మిత, డాక్టరు నోముల అనీల్ కుమార్, కృష్ణా డెంటల్ క్లినిక్ అధినేత, డాక్టరు మోటమర్రి సునీత కు సన్మానం కార్యక్రమం జరుగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 21వార్డు కౌన్సిలర్ గెల్ల సంధ్య రాణి పాల్గొన్నారు. డాక్టరు






అనిల్ కుమార్ మాట్లాడుతూ సీజన్ వారిగ వచ్చే విషజ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం మీడియా కమిటీ చైర్మన్ కాకరపర్తి సోమేశ్వరరావు, ప్రముఖ విద్యా సంస్థలు అధినేత పెనుగొండ రాజీవ్, జిల్లా మండల సంఘం అధ్యక్షుడు తుమ్మేపల్లి చిన్న, దోకుపర్తి సురేష్, దార సూర్యకళ రాజా, మారం బ్రదిరి, సోమయ్య, శివ, మారం రాజ్యలక్ష్మి, సామినేని కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీ చేసిన టీడీపీ మాజీ మంత్రి ఉమా

విజయవాడ, సూర్య వాస్తవం : విజయవాడ రూరల్ మండలం పైదూరుపాడులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన పలువురు లభిదారులకు పెన్షన్ అందచేసి, మాట్లాడారు. పింఛన్ లబ్ధిదారులకు ఇచ్చిన హామీని చంద్రబాబు కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది.ఇచ్చిన మాట ప్రకారం బకాయిలతో కలిసి రూ.7 వేలు పింఛన్ పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కింది. 40 ఏళ్ల క్రితం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రారంభించిన 35/-ల నేడు 4వేలు అయ్యింది. రాష్ట్రంలో 65.31 లక్షల





మందికి పింఛన్లుకు రూ.4,408 కోట్ల మేర పింఛన్లు పంపిణీ జరుగుతుందన్నారు. వైసీపీ హయాంలో ఐదేళ్లపాటు ప్రజలను అణగదొక్కారు. 1.25 లక్షల మంది సచివాలయ సిబ్బందితో పింఛన్ల పంపిణీ ,సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకేరోజు ఐదు సంతకాలు పెట్టారు. డీఎస్సీ తో త్వరలో టీచర్ల నియామకం చేపట్టే బాధ్యత తీసుకుంటారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్టుతో మీ భూములు ఇతరులకు రాసుకునే పరిస్థితి వచ్చింది. అన్న క్యాంటీన్ పునరుద్ధరణ ప్రతి మండల కేంద్రంలో క్యాంటీన్లు పెట్టి రూ.5కే అన్న క్యాంటీన్‌లో భోజనం చేయవచ్చు అని ఉమా. పేర్కొన్నారు. యువతకు ఉద్యోగాల కల్పన కోసం నైపుణ్య కేంద్రాల ద్వారా యువతకు శిక్షణ అందిస్తారు అని కూడా తెలియచేసారు.

# ప్రపంచానికే స్ఫూర్తి ప్రదాత నారా చంద్రబాబునాయుడు

## - పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ పాలడుగు జోత్స్న

మూలపాడు, సూర్య వాస్తవం : సంపద సృష్టించడంలో సరికొత్త మార్గాలను అన్వేషించడంలో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరిగెత్తించడంలో ప్రపంచంలో ఎన్నో దేశాలకి స్ఫూర్తి ప్రదాత నారా చంద్రబాబు నాయుడుని ఎంపీపీ పాలడుగు జోత్స్న అన్నారు. అధికారంలోనికి వచ్చిన మొదటి నెల మేనిఫెస్టోలో ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛన్ల పెంపు ను అమలు చేసిన ఘనత చంద్రబాబు దన్నారు. మేనిఫెస్టో విడుదల చేసిన నాటినుండి నేటి వరకు నెలకు ప్రకటించిన వెయ్యి రూపాయల చొప్పున జులై నెల పెన్షన్ 3000 రూపాయలతో కలిపి నేడు 7వేల రూపాయలను వృద్ధులకు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామినేని రాజా, మూలపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గరికిపాటి శివ గరికపాటి నాగరాజు మహాలక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.



# గుడివాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అవనిగడ్డ డిపో ఆర్టీసీ డ్రైవర్‌ని దుర్భాషలాడి, దాడిచేసిన కేసులో నకిలీ విలేఖరి అరెస్ట్

మోపిదేవి, సూర్య వాస్తవం : మోపిదేవి మండలం, ఉత్తర చిరువోలు గ్రామానికి చెందిన సిరివెళ్ళ రాకేష్ అనే అతను అవనిగడ్డ ఆర్టీసీ డిపో లో డ్రైవర్ గా పని చేస్తున్నట్లు ది.28.06.2024 వ తేదీన సాయంత్రం అవనిగడ్డ నుండి గుడివాడ వస్తుండగా సుమారు 6.25 గంటల సమయంలో బస్ గుడివాడ అతిది హొటల్ దగ్గరికి వచ్చేసరికి, తన బస్ ముందుకు వెళ్లకుండా గుడివాడ కి చెందిన పట్టపు శివ వెంకట నాగేంద్ర (శివ) అనే అతను తన కారుని రోడ్డుకి అడ్డం పెట్టినట్లు, కారు పోనివ్వమని ఆర్టీసీ డ్రైవర్ హారన్ కొట్టగా, కారు తీయకపోయే సరికి బస్ డ్రైవర్ మళ్ళీ హారన్ కొట్టగా, కారు డ్రైవర్ బాగా మద్యం సేవించి వుండి డ్రైవర్ ని దుర్భాషలాడి, చేతుల్తో దాడి చేసి విధులకు ఆటంక పరిచినట్లు, తదుపరి మళ్ళీ బస్ తో సహా బస్ స్టాండ్ కి వెళ్ళిన డ్రైవర్ ని ముందుగా అతిది హొటల్ దగ్గర దాడిచేసిన వ్యక్తి మరొక వ్యక్తి వ్యక్తితో కలసి దుర్భాషలాడి, దాడి చేసినట్లు, డ్రైవర్ పై దాడిచేసిన సమయంలో ఇద్దరు వ్యక్తులలో రెండో వ్యక్తి తాను విలేఖరి అని చెప్పినట్లుగా, డ్రైవర్ సిరివెళ్ళ రాకేష్ ఇచ్చిన



ఫిర్యాదు మేరకు గుడివాడ II టౌన్ పోలీసు స్టేషన్లో కేసు నమోదు అయిన తదుపరి, గుడివాడ II టౌన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.నాగ దుర్గారావు పర్యవేక్షణ లో దర్యాప్తు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు ఆర్టీసీ డ్రైవర్‌ని బస్‌ని దుర్భాషలాడి, దాడిచేసిన ఇద్దరు వ్యక్తులను బేతవోలుకు చెందిన పంచకర్ల శ్రీనివాస్ (వాసు), ముభారక్ సెంటర్‌కి చెందిన పట్టపు శివ వెంకట నాగేంద్ర (శివ) గా గుర్తించడమైనది. విలేఖరి అని చెప్పిన పంచకర్ల శ్రీనివాస్ (వాసు)ను క్షుణ్ణంగా విచారించగా అతనికి ఏవిధమైన దినపత్రికలో గానీ, ఎలక్ట్రానిక్ మీడియాలో అక్రిడిటేషన్ లేకుండా విలేఖరి అని చెప్పుకుని చెలామణి అవుతున్నట్లుగా నిర్ధారణ అయింది. సదరు పంచకర్ల శ్రీనివాస్ (వాసు) ఆదివారం ఉదయం ఆర్టీసీ డ్రైవర్ ని దుర్భాషలాడి, తన విధులకు ఆటంకపరిచి, దాడిచేసిన కేసులో అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం గౌరవనీయులైన జుడీషియల్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్, గుడివాడ వారి కోర్టుకు పంపడమైనది. ఇదే కేసులో మరొక ముద్దాయి అయిన పట్టపు శివ వెంకట నాగేంద్ర (శివ) పరారీలో వున్నాడు అతని గురించి పోలీస్ టీం పంపడం జరిగింది.

# ఇంజినీరింగ్ ప్రవేశాల కౌన్సిలింగ్ ప్రారంభం

అమరావతి సూర్య వాస్తవం : ఏపీలో ఇంజినీరింగ్ ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. నేటి నుంచి 7వ తేదీ వరకు ప్రాసెసింగ్ ఫీజు, రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. జులై 4 నుంచి 10 వరకు ధ్రువపత్రాల పరిశీలన, 8-12 వరకు కోర్సులు, కళాశాలల ఎంపిక కోసం ఆప్షన్ల నమోదుకు అవకాశం ఇచ్చారు. 13న ఆప్షన్ల మార్పు, 16న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు 17-22లోపు కళాశాలల్లో చేరాల్సి ఉంటుంది. జులై 19 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని ఇటీవల కన్వీనర్ నవ్య ప్రకటించారు

# హోదా పై చంద్రబాబు మాట్లాడడంలేదు

విజయవాడ సూర్య వాస్తవం : బీహార్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని నితీష్ తీర్మానం చేసి మోదీ ముందట డిమాండ్ పెడితే, ఏపీకి హోదాపై చంద్రబాబు కనీసం నోరు విప్పడం లేదని ఏపీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. మోదీ సర్కార్ లో కింగ్ మేకర్ గా ఉన్న మీరు, హోదాపై ఎందుకు మౌనం వహిస్తున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి. రాజధాని లేని రాష్ట్రంగా బీహార్ కంటే వెనకబడి ఉన్నామని మీకు తెలియదా ? 15 ఏళు హోదా కావాలని అడిగిన రోజులు మీకు గుర్తులేదా ? రాష్ట్ర అభివృద్ధిలో ఏపీ 20 ఏళు వెనకబడిందని చెప్పింది మీరే కదా ? హోదా ఇవ్వకుంటే మద్దతు ఉపసంహరణ అని ఎందుకు అడగడం లేదు ? మోసం చేసిన మోదీతో హోదాపై సంతకం ఎందుకు పెట్టించలేరు ? ప్రత్యేక హోదాపై మీ వైఖరి ఏంటో చెప్పాలని, రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రం దగ్గర హోదా డిమాండ్ పెట్టాలని అన్నారు.

# తెనాలిలో పెన్షన్ పండుగ



తెనాలి రూరల్, కట్టెవరం ,సూర్య వాస్తవం : ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినట్లు గా , పెంచినమొత్తాన్ని, కలిపి, సచివాలయ సిబ్బందితో గుమ్మం ముందుకు పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుకి దక్కింది. జూలై 1 నుండి పెంచిన మొత్తాన్ని అందించి అవ్వా తాతలకు తెల్లవారుజామునే పెన్షన్ అందించారు. ముఖ్యమంత్రి అదేశాలనుగుణంగా, ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ సూచనలతో తెనాలిలోని గ్రామ, వార్డు లలో అర్హులైన లబ్ధి దారులకు పెన్షన్ పంపిణీ చేసారు. కట్టెవరం గ్రామంలో తెల్లవారుజామున పింఛను పంపిణీ కార్యక్రమం సజావుగా సాగింది. అరకొర సర్వర్లు మోరా ఇంచిన, వాయిదా వేయకుండా అనుకున్న సమయానికి అనుకున్నట్లు పెన్షన్ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, గ్రామ సర్పంచ్ బి. ప్రసాద్, ఎంపిటిసి -1 ఎం. భగత్ సింగ్, కోట యోబు, పిల్లి వేణు ,పిల్లి నాగరాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పశ్చిమ గోదావరి కలెక్టర్ గా మాజీ ఐపిఎస్ సతీమణి



వెస్ట్ గోదావరి, సూర్య వాస్తవం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని పలువురు అధికారులకు పదోన్నతులు కల్పించింది. ఇందులో భాగంగా మాజీ ఐపీఎస్ భార్య నాగరాణి కలెక్టర్ గా ప్రమోషన్ దక్కించుకున్నారు. మాజీ ఐపీఎస్ ఆఫీసర్ అయిన ఉమేశ్ చంద్ర భార్య. 1999 కి ముందు ఉమ్మడి రాష్ట్రంలో నక్సలైట్లు, క్రిమినల్స్, ఫ్యాక్షనిస్టులు ఆయన పేరు చెబితేనే హడలిపోయేవారు. ఆయనను 1999 సంవత్సరంలో హైదరాబాద్ నగరంలోని ఎస్ ఆర్ నగర్‌లో నక్సలైట్లు కాల్చి చంపారు. దీంతో ఆయన రాష్ట్రానికి చేసిన సేవలకు గాను ఉమేశ్ చంద్ర భార్య నాగరాణికి చంద్రబాబు ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగం ఇచ్చింది. తాజాగా జరిగిన పదోన్నతుల్లో ఆమె పశ్చిమగోదావరి కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్నారు.

## ఎన్టీఆర్ భవన్‌పై దాడి కేసులో తీగ లాగుతున్న పోలీసులు- సూత్రధారులపైనా నజర్

అమరావతీ, సూర్య వాస్తవం : తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌పై రెండున్నరేళ్ల కిందట జరిగిన దాడిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ప్రత్యేక అధికారుల బృందం పార్టీ కార్యాలయానికి వచ్చి విచారణ ముమ్మరం చేసింది.దాడి చేసిన వారితో పాటు చేయించిన వారి పైనా పోలీసులు దృష్టి పెట్టారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌పై దాడి ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు. 2021 అక్టోబర్ 19న ఎన్టీఆర్ భవన్ పై వైఎస్సార్సీపీ మూకలు దాడి చేశాయి. ఆ పార్టీ నేతలు దేవినేని అవినాష్, లేళ్ల అప్పిరెడ్డి, ఆళ్ల రామకృష్ణారెడ్డి అనుచరులు దాడి చేశారు. పోలీసులు రెండున్నరేళ్ల తర్వాత పార్టీ కార్యాలయానికి వచ్చి విచారణ చేపట్టారు. ప్రత్యేక అధికారుల బృందం పార్టీ కార్యాలయానికి వచ్చి విచారణ ముమ్మరం చేసింది. పోలీసులు దాడికి పాల్పడిన వారి దృశ్యాలు అన్నీ సీసీ కెమెరాల్లో చూసి నిందితుల్ని గుర్తిస్తున్నారు. దాడి చేసిన వారితో పాటు చేయించిన వారి పైనా పోలీసులు దృష్టి పెట్టారు.గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై 2021 అక్టోబరు 19న వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ప్రధాన అనుచరుడు, వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, విజయవాడ తూర్పు ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్ అనుచరులు దాడి చేశారు. ఈ దాడిలో పలువురు టీడీపీ కార్యకర్తలు గాయపడ్డారు. దాడి జరిగి రెండున్నరేళ్లయినా ఈ కేసులో పోలీసులు ఒక్కరినీ అరెస్టు చేయలేదు. సీసీటీవీ ఫుటేజీలున్నా నిందితుల్ని ఇప్పటివరకు గుర్తించలేకపోయారు. టీడీపీ ఆఫీస్‌తో పాటు ఆ పార్టీ నాయకుడు కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఇంటిపైనా అల్లరిమూకలు దాడి చేశాయి. మరో వైపు రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల టీడీపీ కార్యాలయాలపై దాడులు, ఆ పార్టీ నాయకుల ఇళ్ల ముందు ధర్నాలతో రాష్ట్రం అట్టుడికింది. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని విధంగా ప్రధాన ప్రతిపక్ష పార్టీ కార్యాలయాలపై ప్రణాళిక ప్రకారం జరిగిన దాడులు తీవ్ర విస్మయానికి గురిచేశాయి. వైఎస్సార్సీపీ నేతలు, పోలీసులు కుమ్మక్కై ఈ అరాచకానికి తెగబడ్డారని టీడీపీ నేతల ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు. దాడులపై రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు టీడీపీ అధినేత చంద్రబాబు ఫోన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. రాజకీయ పార్టీల మధ్య విమర్శలు, ప్రతివిమర్శలు సహజమని, కానీ దాడులు తగవని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ దుష్ట సంప్రదాయానికి తెర తీసిందని వివిధ రాజకీయ పక్షాలు తీవ్రంగా ఖండించాయి. కాగా, టీడీపీ ఆరోపణల్ని ఖండించిన వైఎస్సార్సీపీ నేతలు... కార్యాలయాలపై తాము దాడులు చేయలేదని, ఎవరితోనో రాళ్లు వేయించడం, భౌతికంగా ఇబ్బంది పెట్టడం తమ విధానం కాదని పేర్కొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com
రాయలసీమ
కడప, అనంతపురం, చిత్తూరు

# అనంతపురం నియోజకవర్గంలో ప్రారంభమైన పెన్షన్ల పండుగ

- 30 వ డివిజన్ లో కోలాహలంగా పెన్షన్ల పంపిణీ
- అనంతపురం అర్బన్ ఎమ్ ఎల్ ఏ దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు
- నగర మాజీ మేయర్ స్వరూప డివిజన్ ఇంచార్జి దబ్బర రాజేష్ సారధ్యంలో పెన్షన్ల పంపిణీ
- ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



అనంతపురం , (సూర్య వాస్తవం) : తెలుగుదేశం పార్టీ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశానుసారం 30 వ డివిజన్ నందు మాజీ నగర మేయర్ స్వరూప మరియు డివిజన్ ఇంచార్జి దబ్బర రాజేష్ ఆధ్వర్యంలో జూన్ ఒకటో తారీకు తెల్లవారుజామున 6 గంటలకు సచివాలయానికి వెళ్లి సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం నాయకులు,ప్రజలు కలిసి చంద్రబాబు నాయుడు ఫోటోకు పాలాభి షేకం నిర్వహించడం జరిగినది,తదుపరి అర్హులున్న ప్రతి పెన్షనర్ ఇంటికి వెళ్లి సచివాలయం సిబ్బందితో పార్టీ 7000 అమౌంట్ అందజేయడం జరిగినది. (ఏప్రిల్, మే ,జూన్, ఒక్కో నెలకు రూ.1000 చొప్పున జూలై నెలలో 4వేల తో కలిపి ఒక్కొక్కరికి రూ.7000 పెన్షన్) ఇవ్వడం జరిగినది, ప్రతి ఇంటికి వెళ్తుంటే ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తోంది. చంద్రబాబునాయుడు కి పెద్దలు ఆశీర్వచనాలు ఇస్తున్నారు. చెప్పిన మాట నిలబెట్టుకోవడంలో మన ముఖ్యమంత్రికి సాధ్యమవుతుందని పెన్షన్ దారులు తమ ఆనందాన్ని తెలియజేస్తున్నారు రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే టిడిపి తోనే సాధ్యమని చెప్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం, జనసేన,బి జె పి కార్యకర్తలు ప్రజలు పతకమూరి బాబు,బెల్లం వేణు గోపాల్, ప్రభు, ప్రసాద్, నాగేంద్రమ్మ,రమ మరియు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



# ఫించన్ల విషయంలో అనవసర విమర్శలు సరికాదు

## –టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి




ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): ఫించన్ల విషయంలో అనవసర విమర్శలు సరికాదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఎమ్మెల్యే వరదరాజురెడ్డి కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాలన పూర్తి స్థాయిలో మొదలవ్వక ముందే విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. చంద్రబాబు విజన్, పాలనాదక్షతపై నమ్మకంతో ప్రజలు గెలిపించారని వివరించారు. వృద్దాప్య, వితంతు ఫించన్లు విషయంలో 4000కు పెంచి, ఏప్రిల్ నుంచి బకాయిలు కలిపి జూలై లో 7000 ఇస్తామని చెప్పారని, చెప్పిన విధంగా ఇచ్చారని, వికలాంగులకు 6000 చేస్తామని, మంచానికి పరిమితమైన వారికి 10,000, డయాలసిస్ పేషంట్లకు 15,000 ఇస్తామని మాత్రమే చెప్పారని తెలిపారు. మెగా డీఎస్సీ విషయంలో 5 సంవత్సరాల పాటు ఒక్క జాబ్ వదలని వైసిపి విమర్శించడం సరికాదన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే 16,000 పోస్టులు వదిలారని, భవిష్యత్తులో అన్ని రకాల ఉద్యోగాలు వదులుతారని వివరించారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నూతన ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల నుంచి సంవత్సరం రోజుల పాటు విమర్శలు చేయనని చెప్పి, ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటై నెల రోజులు పూర్తి కాలమునుపే విమర్శలు గుప్పించడం సరికాదన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం మద్యపాన నిషేధం, సిపిఎస్ రద్దు, కడప స్టీల్ ప్లాంట్ నిర్మించలేదని, అమరావతి రాజధాని నిర్మాణం జరగలేదని గుర్తు చేశారు. నిర్మాణాత్మక విమర్శలు చేయాలని, హుందాగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, కామిశెట్టి బాబు, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య పాల్గొన్నారు.

# శ్రీ క్షేత్రం శ్రీ వీరభద్ర శివాచార్య స్వామి జీ సిద్దరబెట్ట ఫ్రీడమ్ ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ శాంతి సేవా జాతీయ పురస్కారం



హిందూపురం టౌన్, (సూర్య వాస్తవం ): సర్వధర్మ ఆశ్రమము, కల్లూరు గ్రామము, లేపాక్షి మండలం హజరత్ సయ్యద్ మహమ్మద్ యుసుపుల్లాషా కమాల్పాషాఖాద్రి సద్గురువు దివ్య సమాధి దగ్గర పిఠాధిపతి రఫీక్ సాహెబ్ సర్వధర్మ ఆశ్రమము వారి ఆధ్వర్యంలో సర్వమత ఆధ్యాత్మిక సమ్మేళనం ఘనంగా జరిగింది గురువులు శ్రీ క్షేత్రం వీరభద్ర శివాచార్య స్వామి జీ సిద్దరబెట్ట అశ్వర్థనారాయణగౌస్వామిజీ పాద సాదరేణు (బూడిదగర్లపల్లి డాక్టర్ ఉమర్ అలిషా శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా విజ్ఞానఆధాత్మిక పీఠం తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఫ్రీడమ్ ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ యునై టెడ్ ఫ్రంట్, ముస్లిం నగారా జాతీయ అధ్యక్షులు కల్లూరు మొహమ్మద్ ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో అన్నదాత ఏసీ నాగరాజు అధ్యక్షతన శ్రీ క్షేత్రంశ్రీ వీరభద్ర శివాచార్య స్వామి జీ సిద్దరబెట్ట ఫ్రీడమ్ ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ శాంతి సేవా జాతీయ పురస్కారం అందజేశారు. శ్రీ క్షేత్రం వీరభద్ర శివాచార్య స్వామి జీ సిద్దరబెట్ట వారు శాంతి సామరస్యం సామాజిక సేవ మత సామరస్యం పరమత సహనం సోదర భావం వసుధైక కుటుంబ నిర్మాణం లో సేవలకు నిర్వాహకులు ఫ్రీడమ్ ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ శాంతి సేవా జాతీయ పురస్కారం అందజేశారు ఈ కార్యక్రమం లో ఆధ్యాత్మిక వేత్తలు సామాజిక సేవకులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి మసీదు దేవాలయం చర్చి గురుద్వార బౌద్ధ ఆరామాలను ఉచిత వైద్య శిబిరాలుగా అన్నార్థులకు లంగర్లుగా విద్యాలయాలుగా మారుద్దాం కుల మత వర్గ వర్ణాల అడ్డు గోడల్ని కూలుద్దాం. మతోన్మాదాన్ని వివక్షా వైశమ్యా లను కూకటి వేళ్ళతో పెకలిద్దాం. శాంతి సేవ సహనం సౌభ్రాతృత్వం మత సామరస్యం పరమత సహనం సోదరభావం అనే సుగుణాలు పరిమళాలు వెదజల్లే విభిన్న పుష్పాల పూ తోటను సృష్టిద్దాం.దేశభక్తి జాతీయసమైక్యత దేశ సుస్థిరత మానవత్వం సమానత్వం అనే ఆచరణాత్మక వసుధైక కుటుంబాన్ని ప్రపంచదేశాలకు తలదన్నే ఒక అఖండ భారతాన్ని నిర్మిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో పుర ప్రముఖులు సాధు చెట్టి సంఘం అధ్యక్షులు జెఈ. వెంకటస్వామి. ముస్లిం మైనారిటీ డెవలప్ మెంట్ ఉబెదుల్లా హుసేన్.మౌలానా షాబుద్దీన్. సున్నీ జమాత్ అధ్యక్షులు దౌలా. తదితరులు పాల్గొన్నారు

# తల్లి జన్మనిస్తే వైద్యుడు పునర్జన్మ ఇస్తాడు : వైద్యం నారాయణ హరి

## –లయన్ పోతుగుంట రమేష్ నాయుడు




రాజంపేట టౌన్ సూర్య వాస్తవం : రాజంపేటలో ఐఎంఏ హాల్ నందు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట వారిచే వైద్యులకు సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి సి రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జూలై ఒకటో తారీఖున జాతీయ వైద్యుల దినోత్సవం గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఈ సందర్భంగా డాక్టర్లకు ఎంతో గురుతమైన బాధ్యత ఉందని రోగులకు సరైన సమయంలో సరైన చికిత్స అందించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు వైద్యుల దినోత్సవ సందర్భంగా రాజంపేటలోని ప్రముఖ వైద్యులు ఆయన డాక్టర్ నవీన్ కుమార్ డాక్టర్ శ్రీహరి డాక్టర్ అబూబకర్ల సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సంగరాజు నరసింహరాజు కార్యదర్శి పీ సంతోష్ కోశాధికారి నరసింహ సభ్యులు డాక్టర్ సుధాకర్ పోతుగుంట రమేష్ నాయుడు పిడికిట్టి నాగేశ్వరరావు పెనిగల్లపాటి చంద్ర టి లక్ష్మీనారాయణ షేక్ అబ్దుల్లా ఏ వెంకటసుబ్బయ్య డాక్టర్ జగన్మోహన్ డాక్టర్ బాలరాజు లయన్ నాజర్ రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# దయార్థ హృదయుడు మా బాబు : పంతగాని



రైల్వేకోడూరు( సూర్య వాస్తవం) : రాష్ట్రంలో నిరుపేదలకు పింఛన్ పథకం ద్వారా 7వేల రూపాయలను అందజేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడుకే దక్కిందని రైల్వేకోడూరు టిడిపి నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ అన్నారు. సోమవారం రైల్వే కోడూరులోని ఆయన కార్యాలయంలో పింఛన్ సందర్భంగా అభిమానులకు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలలో అమలు చేయడానికి సకల విధాల పని చేయడంలో నారా చంద్రబాబునాయుడు కు సాటి లేరని అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన సురక్ష పాలన అనే పదాలకు నిదర్శనం చంద్రబాబు అని అన్నారు. రైల్వే కోడూరులో వృద్ధులు పింఛన్ తీసుకున్న సందర్భంలో చంద్రబాబును అభిమానంతో వృద్ధులు ప్రశంసిస్తున్నారని ఇవన్నీ చంద్రబాబుకు ఆశీర్వచనాలని అన్నారు. చంద్రబాబు ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఆర్థిక బడ్జెట్ సక్రమంగా లేకపోయినా సంపదను సృష్టించి ప్రజలకు సేవ చేయడంలో చంద్రబాబు మొదటి వారని ఆయన చేస్తున్న పరిపాలన రాష్ట్ర ప్రజలకు సుభిక్షమని ఆయన ప్రతినిత్యం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరుని వేడుకున్నట్లు పంతగాని నరసింహ ప్రసాద్ పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ పింఛన్ పంపిణీతో దివ్యాంగురాలు కన్నులలో ఆనంద భాష్పాలు



రాజంపేట టౌన్, సూర్య వాస్తవం: సోమవారం ఎన్టీఆర్ పింఛన్ని పంపిణీ చేయడానికి వెళ్లిన మాజీ స్టేట్ డైరెక్టర్ రోడ్లు భవనాల అభివృద్ధి సంస్థ గండికోట గుల్జార్ భాషతో గత ఐదు సంవత్సరాల నుండి తన బిడ్డ రజియా సుల్తానాకు పింఛన్ ఇవ్వమని కాళ్ళ వేళ్ళ సచివాలయా నికి, వాలంటీర్ల చుట్టూ తిరిగి సమయం వృధా చేసుకున్నాము. నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాం గులకు 3000 వేల నుంచి ఏకంగా 6000 ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు... ఈ సందర్భంగా దివ్యాంగురాలు , నారా చంద్రబాబు నాయుడుని దీవిస్తూ చిరకాలము మీరే ముఖ్యమంత్రిగా ఉండాలని మనసా, వాష, అల్లాహ్ ను కోరుకుంటున్నానని దీవించారు..జగన్ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు పింఛన్ రాలేదని ఆవేదన పడ్డారు.ఈ సందర్భంగా దివ్యాంగురాలు తల్లితండ్రులు మా ఆయుష్షు కూడా చంద్రబాబుకి ఆయన నాయకత్వానికి మేము ధారపోస్తామని చిరకాలము వారి వెంటే నడుస్తామని అల్లా సాక్షిగా ప్రమాణం చేశారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తెలుగుదేశం ప్రభుత్వం పెన్షన్ల పంపిణీ



కడప సూర్య వాస్తవం ప్రతినిధి : కడప జిల్లా వ్యాప్తం గా తెల్లవారుజా మున నుంచే సచి వాలయ సిబ్బందితో తెలుగుదేశం పార్టీ క్యాడర్లు లబ్దిదారుల ఇళ్ళ వద్ద పెంచిన పెన్షన్లను ఒక పండగలా పంపిణీ చేస్తున్నారు. దీంతో లబ్దిదారుల కళ్ళలో ఆనందం వెల్లివిరుస్తుంది. కడప నగరంలోని 28 వ డివిజన్ శారద నిలయం విధితో పాటు పూసల వీధిలో మాజీ డిప్యూటీ మేయర్ టీడీపి నేత ఆరిపుల్లా సచివాలయ సిబ్బందితో కలిసి లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు భరోసా కల్పిస్తూ 30 రూపాయల నుంచి పెన్షన్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 4 వేల రూపాయలు పెన్షన్లను లబ్దిదారులకు ఇవ్వడంతో లబ్దిదారుల ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆరిపుల్లా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో యువ నాయకుడు అబ్దుల్, కమల్ భాష, షామీర్, షా మహమ్మద్, మున్నా, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా గెలిచాడు.. విప్ గా నిలిచాడు.. ఇది రాజకీయ జీవితం



రైల్వే కోడూరు, (సూర్య వాస్తవం): రైల్వేకోడూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే శ్రీధర్ గతంలో ముక్కవారిపల్లె సర్పంచ్ గా గెలవడంతో అటు తర్వాత రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జ్ కింగ్ మేకర్ ముక్కా రూపానంద రెడ్డి ఆశీస్సులతో ఉమ్మడి అభ్యర్థిగా ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయ దుందుభి మోగించిన విషయం విధితమే. అయితే నాలుగుసార్లు వైసిపి ఎమ్మెల్యేగా గెలిచిన కొరముట్ల శ్రీనివాసులు ఐదవ తపా నియోజకవర్గ ప్రజల చేతుల్లో శృంగభంగం తప్పలేదు. ఎన్నికలలో తెలుగుదేశం బిజెపి జనసేన అభ్యర్థులు పోటీపడిన సందర్భంలో కీలకపాత్ర వహించిన రూపానందరెడ్డి కేంద్రం లో చక్రం తిప్పిన తనకంటూ ప్రత్యేక స్థానంగా తన శిష్యుడికి ఎమ్మెల్యే టికెట్ ఇప్పించుకొని, విజయంతోనే మంగళగిరిలో కాలు పెడతామని లేని పక్షంలో ఇటు రానే రానని శపథం చేసిన, ముక్క రూపానంద రెడ్డి, కోట్లాది రూపాయలు వెచ్చించి మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తన అభ్యర్థిని చక్కటి మెజార్టీతో నియోజకవర్గ ప్రజల మన్నలను రూపానందరెడ్డి కుటుంబం సొంతం చేసుకుంది. అదే కోవలో అధిష్టానం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటు జనసేన అధ్యక్షులు అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మధ్య చక్కటి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న రూపానంద రెడ్డి తన ప్రాబల్యాన్ని అధిష్టానం వద్ద తన బలాన్ని బలపరిచి ఎమ్మెల్యేగా ఉన్న ఆరవ శ్రీధర్ ను జనసేన అధిష్టానం ప్రభుత్వ విప్ గా గుర్తించి ఇవ్వడం రూపానంద రెడ్డికి మకుటం లేని మహారాజుగా నియోజకవర్గంలో ముఖ్య నాయకుడిగా ఎదిగారని నియోజకవర్గ ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. వినయ విధేయతేలే పెట్టుబడిగా పెట్టిన అరవ శ్రీధర్: రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ముక్క వారిపల్లెలో రూపానంద రెడ్డి ప్రియ శిష్యుడుగా సర్పంచ్‌గా ఎన్నికైన అరవ శ్రీధర్ రూపానంద రెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉంటూ సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యేగా ఎన్నికై తన వినయ విధేయతలే పెట్టుబడిగా పెట్టి అంచలంచెలుగా ఎదిగిన అరవ శ్రీధర్ ముక్క వారి పల్లెలోని సామాన్య దళిత కుటుంబంలో పుట్టిన ఆరవ శ్రీధర్ తన తండ్రి విఆర్ఓ గా అరవ వెంకటయ్య, తల్లి అరవ ప్రమీలకు మొదటి సంతానం ప్రభుత్వ విప్, రెండవ సంతానం శ్రీలత లు ఇది అరవ శ్రీధర్ కుటుంబ చరిత్ర. అయితే శ్రీధర్ విజయవాడ నందు బిటెక్ పూర్తి చేసి దాదాపు 60 వేల రూపాయలు ఉద్యోగాన్ని అనుభవిస్తూ తమ రాజకీయ గురువు టిడిపి ఇన్చార్జి ముక్కరూపానంద రెడ్డి ఆదేశాల మేరకు ఉద్యోగాన్ని వదిలేసి రూపానంద రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ఉమ్మడి అభ్యర్థిగా ఎమ్మెల్యే నుండి విప్ గా ఎంపిక కావడం విశేషం. అయితే వైసీపీ ప్రభుత్వంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిస్తే ఒక్కదపా విప్ ను ప్రసాదించారని అయితే ప్రస్తుత ఉమ్మడి ప్రభుత్వం మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలిచిన అరవ శ్రీధర్ ను నెల రోజుల్లోనే ప్రభుత్వ విప్ గా ఎంపిక చేయడం రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అటు దళితుల్లోనూ, ఇటు రాజకీయ విశ్లేషకులు లోను ఎంతో గొప్ప విషయమని చర్చించుకుంటున్నారు. అయితే వీటన్నిటికీ అరవ శ్రీధర్ వినయము, విధేయత పెట్టుబడిగా కలిగి ఉండడం రాజకీయ అదృష్టం అరవ శ్రీధరకు కలిసొచ్చిందని చెప్పవచ్చు.

# అవ్వ తాతల సంక్షేమమే ముఖ్యమంత్రి ఆశయం

## – టిడిపి ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి



రైల్వే కోడూరు (సూర్య వాస్తవం): రైల్వే కోడూరు మండలంలోని వెంకటరెడ్డి పల్లి, ,తిమ్మిశెట్టిపల్లి, ధర్మాపురం తదితర ప్రాంతాలలో సోమవారం రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందజే శారు. ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడు తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీలను భాగంగా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 7వేల రూపాయలు పింఛన్లను మంజూరు చేసి పెన్షన్ల పండుగగా ఒకటవ తేదీన వైభవోపేతంగా అందజేశారు. అదేవిధంగా గత ప్రభుత్వం ఉత్తుత్తి చేతగాని హామీలను గుప్పించి ప్రజల చేత చీ కొట్టించుకున్న వైనం అందరికీ తెలిసిందే. అయితే అనుభవశాలి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి 7వేల రూపాయలు లబ్ధిదారులకు అందజేసినారని ధైర్య సాహస కార్యక్రమమని అన్నారు. దేశంలో ఎక్కడా ఇవ్వని పెన్షన్ కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ లో ఒకే ఒక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ సహాసానికి ఒడిగట్టారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాతంశెట్టి నాగేంద్ర, గుండయ్య నాయుడు, కమతం నాగరాజు, రవికుమార్ రాజు, సతీష్ రాజు, తల్లెం రమణారెడ్డి, తిరుపాలు, వేణుగోపాల్ రెడ్డి, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి, కొప్పల అరవింద్ తోపాటు తెలుగుదేశం జనసేన పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోగస్ పింఛన్లపై చర్యలు..!

- అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు
- అవినీతి లేకుండా పరిపాలన
- శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్



దువ్వూరు, సూర్య వాస్తవం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా పింఛన్లను అందిస్తామని, బోగస్ పింఛన్లపై కఠిన చర్యలు తప్పవని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన దువ్వూరులో పింఛన్లను మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, దువ్వూరు టౌన్ టిడిపి అధ్యక్షులు పాపినేని రాంబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 4000 రూపాయలు పెంచిన పింఛన్ కు అదనంగా మరో 1000 రూపాయలు ఏప్రిల్, మే, జూన్ నెలలో కలిపి మొత్తం 7000 రూపాయలు పింఛన్ అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి సచివాలయం నందు బోగస్ పింఛన్లు ఉన్నాయని వాటిని ఈ నెలలో తొలగించేస్తామని ఆయన తెలిపారు .ఎంపీడీవో, ఆర్డీవోలకు తెలియజేశామని సదరం సర్టిఫికెట్లు నకిలీవి ఉన్నాయని వాటిని పరిశీలించి బోగస్ పింఛన్ తొలగించే కార్యక్రమం చేపడతామన్నారు. అలాగే ఆధార్ కార్డులో చాలామంది వయస్సు మార్చుకున్నారని అటువంటి వారిపై కూడా చర్యలు తప్పవని తెలిపారు. పింఛన్లతో ఇన్ని రోజులు తీసుకున్న డబ్బులు తిరిగి ప్రభుత్వానికి చెల్లించేలా చర్యలు చేపడతామన్నారు .అలాగే సదరం సర్టిఫికెట్లు ఇచ్చిన అధికారులపై కూడా చర్యలు తప్పవని ఎమ్మెల్యే అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చెప్పిన విధంగా పింఛన్లు పెంచి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుగుణ శ్రీ, తహసిల్దార్ ఉమారాణి, మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, దువ్వూరు టౌన్ టిడిపి అధ్యక్షులు పాపినేని రాంబాబు, మైదుకూరు నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కారపురెడ్డి సంజీవరెడ్డి ,జనసేన నియోజకవర్గ నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య, మైనార్టీ నాయకులు తాహార్ హుస్సేన్, టిడిపి నాయకులు తోట పెద్ద గురప్ప, అందే శ్రీనివాసులు,సురేష్ యాదవ్, గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, శెట్టి నాగరాజు యాదవ్, పంచాయతీ కార్యదర్శి గోసుల వీరారెడ్డి, సచివాలయ సిబ్బంది, పెద్దఎత్తున టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా జోరుగా పెన్షన్ల పంపిణీ

## – ఇంటింటికి వెళ్లి అవ్వ తాతలను పలకరించి పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



చెన్నూరు , సూర్య వాస్తవం : అసహాయులకు, అభాగ్యులకు, దివ్యాంగులకు, వివిధ రకాల దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న వారందరికి అండదండగా ఉంటూ వారి ఆర్థిక భద్రత భరోసాగా నిలిచేందుకు నాడు మాజిక పెన్షన్లు ప్రవేశపెట్టిన మహనీయులు ఎన్టీఆర్ పేరుపైన రాష్ట్రవ్యాప్తంగా ఒక పండుగ లాగా, ఒక జాతర లాగా అవ్వ తాతల ముఖాలలో చిరునవ్వు చూడడమే లక్ష్యంగా వారికి 4000 రూపాయలతో పాటు, ఏప్రిల్ నుండి జూలై నాటికి 3000 రూపాయలతో కలిపి ?7,000 ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవ్వడం జరిగిందని కమలాపురం శాసనసభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, సోమవారం ఆయన మధ్యాహ్నం చెన్నూరు లోని ఇంటింటికి వెళ్లి అక్కడ ఉన్న దివ్యాంగులకు, అవ్వ తాతలను ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలు తెలుసుకొని పెన్షన్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక పెన్షన్ల విషయంలో అవ్వ తాతలకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారందరికీ కూడా ఒక ఆసరాగా, ఒక బాసటగా నిలిచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్లను మూడువేల నుండి 4 వేల వరకు పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి నెలలో ఒకటవ తేదీ తెల్లవారక ముందే సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు, గతంలో కూడా వెయ్యి రూపాయలు ఉన్న పెన్షన్ను 2000 రూపాయలకు పెంచిన ఘనత కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేనన్నారు, అంతకుముందు ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు బాణాసంచ పేలుస్తూ పూలు చల్లుతూ బ్యాండ్ బాజాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు, చెన్నూరు తాసిల్దార్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మహిళలతో పాలాభిషేకం గావించారు, తదుపరి ఎమ్మెల్యే పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి చెన్నూరు లోని ఇంటింటికి వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ పెన్షన్లు పంపిణీ చేశారు, ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కల్లూరు విజయభాస్కర్ రెడ్డి,ఇందిరెడ్డిరెడ్డి శివారెడ్డి ,పొట్టి పాటి రాణా ప్రతాపరెడ్డి, గుమ్మల మల్లికార్జునరెడ్డి, బుజ్జి రెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మాజీ అటవీ శాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, ముండ్ల శ్రీనివాసులు రెడ్డి, హనుమాన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, ఆకుల ప్రసాద్ బాబు, లేవాకు శివా రెడ్డి, మైనార్టీ నాయకులు షబ్బీర్, కె సుభాన్ భాష, కరీం, యామాల మణికంఠ , సుబ్రహ్మణ్యం డాక్టర్ పిచ్చయ్య, కల్లూరు ఓబుల్ రెడ్డి, కుందేటి లడ్డు బాబు, శ్రీను, రాంప్రసాద్, సచివాలయ ఉద్యోగులు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# జిల్లా స్విమ్మింగ్ జట్టు ఎంపిక



కడప బ్యూరో సూర్య వాస్తవం : కడప నగరంలోని వైఎస్ఆర్ క్రీడాపాఠశాలలో ఆదివారం జిల్లాస్థాయి స్విమ్మింగ్ జట్టు ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలను స్విమ్మింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎస్.రాజశేఖర్ ప్రారంభించారు. సబ్ జూనియర్, జూనియర్ విభాగాల్లో ఎంపికలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికయ్యే క్రీడాకారులు జూలై 13, 14 తేదీల్లో కర్నూలు జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# సమయపాలన పాటించని అధికారులు

## –11.30 అయిన విధులకు హాజరుకాని సబ్ రిజిస్టర్




పత్తికొండ (సూర్య వాస్తవం) : అధికారులు సమయానికి విధులకు రావాల్సి ఉన్నప్పటికీ ఇష్టానుసారంగా హాజరవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పత్తికొండలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ అధికారి 11:30 వరకు కూడా విధులకు హాజరు కాకపోవడంతో అయన ఖాళీ సీటు దర్శనమిచ్చాయి. రిజిస్టర్ పనుల నిమిత్తం వచ్చిన పలు గ్రామాల ప్రజలు చేసేదేమీ లేక ఎప్పుడు వస్తారో అంటూ ఎదురు చూస్తూ కూర్చున్నారు. ముఖ్య అధికారే సమయానికి రాకుండా ఇష్టానుసారంగా హాజరు కాకపోవడం పట్ల యథా రాజా తథా ప్రజా అనే విధంగా తయారయింది. జిల్లా ఉన్నతాధకారులు పత్తికొండలోనీ ప్రభుత్వా కార్యాలయాలకు వచ్చి పరిశీలిస్తే అధికారులకు కుర్చీలన్నీ ఖాళీగానే దర్శనం ఇస్తాయని అంటున్నారు స్తానిక ప్రజలు. ఇప్పటికైనా అయ్యా శాఖల జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ కార్యాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం



ఒంటిమిట్ట సూర్య వాస్తవం : మండల కేంద్రమైన ఒంటిమిట్టలో సోమవారం పెన్షన్లు పంపిణీ కార్యక్రమం గ్రామంలో నిర్వహించి తదుపరి శ్రీ కోదండ రామస్వామి దేవాలయం వెనుకలు ఉన్న తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మె వద్ద మండల సీనియర్ టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ హర్షాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదుపరి విలేకరులతో రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య మాట్లాడుతూ చెప్పిన మాట ప్రకారం మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన మేరకు పెన్షనర్లకు ఏప్రిల్ మే జూన్ మూడు మాసాల కలిపి వేయి చొప్పున కలుపుతూ మొత్తంగా 7000 రూపాయలు పెన్షన్లకు అందించడం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని అన్నారు కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు విధానాలు సరైన మనీ అన్నారు. మహిళా నాయకురాలు ఓబులేని సుబ్బు మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ వెంటనే నడవడంతో రాష్ట్రంలో సుస్థిర పాలన ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మోదుగుల నరసింహులు, పామూరు సుబ్రహ్మణ్యం, అడ్వకేట్ రాందాస్ ఆదినారాయణ, మామిలేశ్వరయ్య మామిళ్ళ రామకృష్ణ, పసుపులేటి వెంకటరమణ, పసుపులేటి మల్లికార్జున, గుర్రంకొండ శ్రీనివాసులు, సయ్యద్ చాంద్ బాషా, బోగ శంకరయ్య, మామిళ్ల శ్రీహరి, బివి రమణ, గుంటి ప్రసాద్, మోదుగుల చిన్న పెంచలయ్య, చెర్లోపల్లి శరత్ కుమార్ రెడ్డి, చిన్న కొత్తపల్లి వెంకటేశ్వర్లు, మహేంద్ర చెంచు పల్లి శ్రీనివాసులు రెడ్డి, మఠం రాజు యాగల, తిరుపాలు, జవాజి, శ్రీనివాసులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ

కాశి నాయన, సూర్య వాస్తవం : కాశినాయన మండలం రెడ్డి కొట్టాల గ్రామంలో టిడిపి నాయకులు ఒబినేని రోహిత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అవ్వ తాతలకు వికలాంగులకు ఇంటి దగ్గరికి వెళ్లి స్వయంగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,జిల్లా కార్యదర్శి మురళీ కృష్ణ యాదవ్, బాలాజీ, నరసింహులు, రామకృష్ణ, శీనుపాల్గొన్నారు.



# డాక్టర్స్ , ఆడిటర్స్ డే .. సమాజ సేవకు పునరంకితమవ్వండి

## – డా . యం. విరూపాక్ష రెడ్డి, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్



గుత్తి, సూర్య వాస్తవం : లయన్స్ క్లబ్, గుత్తి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ఘనంగా జరుపుకున్నారు. జులై 1 ను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రకటించి ఆనవాయితీగా జరుపుకుంటుంది. బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బిధన్ చంద్ర రాయ్ జన్మదినోత్సవాలను పురస్కరించుకుని ఈరోజును జరుపుకుంటారు. విపత్కర పరిస్థితులలో ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులు మరియు ఆరోగ్య కార్యకర్తలందరికీ డాక్టర్స్ రోజు అంకితం చేయబ



డింది. ప్రాణాలను కాపాడటానికి నిరంతరం కష్టపడుతున్న దేవదూతల కంటే వారు తక్కువ కాదు, అంటే వారి ప్రాణాలను పణంగా పెట్టడం. జాతీయ వైద్యుల దినోత్సవం ప్రజలందరి జీవితంలోని వైద్యులు, నర్సులు ఆరోగ్య సంరక్షణ నిపుణులందరికీ వారు ప్రజల కోసం చేసిన సేవాలన్నంటికీ కృతజ్ఞతలు ప్రజా ఆరోగ్యం అనారోగ్యం బారిన పడినప్పుడు పౌర సమాజం దానికి కాయకల్ప చికిత్స చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజా సైన్సు వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా.ఎం సురేష్ బాబు తెలిపారు. ప్రజా ఆరోగ్య వ్యవస్థను ప్రభుత్వం పటిష్టం చేసి అందరికి ఆరోగ్యన్ని సమకూర్చినప్పుడే ఉత్తమ పౌర సమాజం ఏర్పడుతుందని అభిప్రాయ పడ్డారు. లయన్ జిలాన్ ఖాన్, మక్బుల్, నూతన అధ్యక్షులు శ్రీనివాసులు, కోశాధికారి శివ తదితరులు పాల్గొన్నారు అనంతరం డా. సి ఎల్లప్ప, డా. పయ్యావుల మణిదీప్, డా శాంతిప్రియ, డా. తిరుపతి నాయుడిని ఘనంగా సన్మానించారు.

# మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేందర్ గౌడ్ చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ



గుంతకల్లు ప్రతినిధి సూర్య వాస్తవం: గుంతకల్లు పట్టణంలో 20 వార్డు నందు సోమవారం అధికారులతో కలిసి రాష్ట్ర ఉపా ధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్.మరియు పవన్ గౌడ్.చేతుల మీదుగా పింఛన్ పంపిణీ చేపట్టారు అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం ఆలోచించే.శ్రామికుడు.ప్రజలే దేవుళ్ళుగా నడుచుకుంటున్నటు వంటి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ఆలోచన చేసి రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతోనే ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చారు.హామీలలో భాగంగానే. మొట్టమొదటగా మీ అవ్వ తాతల కోసం ప్రతి ఒక్క కుటుంబంలో వెలుగు నింపడానికే నాలుగు వేల రూపాయలు పెన్షన్ చేస్తానని చెప్పడమే గాక. గత మూడు నెలలది ఈ నెలది ఒకేసారి ఏడు వేల రూపాయలు ఇస్తాను. గతంలోని చెప్పాడు ఏమాత్రం ఆలోచన చేయకుండా ఎన్టీఆర్ భరోసా పేరుతో 7000 రూపాయలు అందించారు ఏది ఏమైనా రాబోయే రోజుల్లో కూడా తెలుగుదేశం పార్టీ కారులో ఉన్నంతకాలం రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర కూడా తెలియజేశారు ఈ కార్యక్రమంలో అనిల్ గౌడ్ శ్యాం కుమార్ విజయ్ అతి నజీర్ గౌతమ్ గణేష్ బబ్లు ఎన్డీఏ కూటమి కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మంగంపేట డేంజర్ జోన్ ఆర్ఆర్ 5 పరిధిలో ప్యాకేజీ డబ్బులను విడుదల చేపించి తక్షణమే కుటుంబాలను ఆదుకోండి



రైల్వే కోడూరు/ఓబులవారిపల్లె, (సూర్య వాస్తవం): రాజంపేట ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కి రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలం, మంగంపేట గ్రామపంచాయతీ ఆర్,ఆర్ 5 డేంజర్ జోన్ పరిధిలో నివసిస్తున్న ప్రజలకు పెండింగ్‌లో ఉన్న ప్యాకేజీలను తక్షణమే పంపించి ఆ కుటుంబాల ను ఆదుకోవాలని సోమవారం ఆర్డీవోకు వినతి పత్రం ద్వారా కామ్రేడ్ పండుగోల మణి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగంపేట పరిధిలో హరిజనవాడ, అరుంధతి వాడ, కాపు పల్లెలో ఇంకా కొంతమందికి ప్యాకేజీల డబ్బులు రాక నానా ఇబ్బందులు పడుతూ అటు ఓబులవారిపల్లె రెవెన్యూ తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ, ఇటు రాజంపేట ఆర్డీవో కార్యాలయం చుట్టూ తిరుగుతూ నానా ఇబ్బందులు పడుతున్నారని పెండింగ్లో ఉన్న ప్యాకేజీలను తక్షణమే ఆ కుటుంబాల వారికి డబ్బులు విడుదల అయ్యేటట్లు చేసి వారిని ఆదుకోవాలని ఆయన మరొకసారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు, రైల్వేకోడూరు నియోజకవర్గ అధ్యక్షులు కామ్రేడ్ రేవూరి శంకరయ్య, వెంకటేశు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

## – సయ్యద్ మెహతాజ్ బేగం



రైల్వే కోడూరు (సూర్య వాస్తవం) తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్టీఆర్ బరోసా మాటను నిలబెట్టుకుని ఈనెల నుండే 4, వేల రూపాయలు పెన్షన్ గడిచిన మూడు నెలల కాలానికి పెంచిన 1000 రూపాయలు చొప్పున 3 వేల రూపాయలు కలిపి మొత్తం 7, వేల రూపాయలు సోమవారం రైల్వేకోడూరు మండలం జగదంపల్లి బాలాజీ నగర్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం సచివాలయ సిబ్బంది సమన్వయంతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.అనంతరం మెహతాజ్ మాట్లాడుతూ పెంచిన పెన్షన్లు సామాజిక భద్రత ఫించన్ 7, వేల రూపాయలు, వికలాంగులకు 6, వేల రూపాయలు శాశ్వతంగా బెడ్ మీద ఉండే వారికి 15, వేల రూపాయలు లబ్ధిదారులకు అందజేశామని ఆమె పేర్కొన్నారు.

# బొజ్జ రోశన్న ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ



పోరుమామిళ్ల సూర్య వాస్తవం: తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన వెంటనే పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేయాలని అవ్వ తాతల ముఖంలో చిరునవ్వు నింపాలని చేసిన పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందని బద్వేల్ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోశన్న అన్నారు. పోరుమామిళ్ల మండలం అక్క రెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ గొడుగునూరు గోపాలమ్మ ఆధ్వర్యంలో అక్కల్ రెడ్డి పల్లె, కృపా నగర్, జిల్లెల్ల, వాసుదేవపురం, వెంకటాపురం గ్రామాలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన స్వయంగా ప్రారంభించి, పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టబోతోందని, ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని కార్యక్రమాలు అమలు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల టిడిపి నాయకులు ఎన్ భైరవ ప్రసాద్, జయరాం, జనసేన నాయకులు సిద్దు, టిడిపి నాయకులు కిషోర్, యాదవ్, జనార్దన్, గురయ్యపాల్గొన్నారు.

# ఇచ్చినమాటను నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు నాయుడు

## –టిడిపి అధికార ప్రతినిధి పి.ముని శేఖర్ రెడ్డి




మైదుకూరు, (సూర్య వాస్తవం): ఎన్డీఏ కూటమి తరపున ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అవ్వ , తాతలకు ఇచ్చే పెన్షన్ 4000 వేల రూపాయల కు పెంచుతానని ఏప్రిల్ , మే , జూన్ నెల 3వేల రూపాయలతో కలిపి జూలై ఒకటో తేదీన ప్రతి ఇంటికి వెళ్లి సచివాలయ సిబ్బంది 7 వేల రూపాయలు పెన్షన్ ఇస్తారని హామీ ఇచ్చి ఇచ్చినమాటను నిలబెట్టుకున్నందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేస్తూదేశ చరిత్ర లోనే తొలిసారిగా ఒకే రోజు 4400 కోట్ల రూపాయలు సామాజిక. పెన్షన్ల కు ఖర్చు చేసిన ఘనత మన చంద్ర బాబు నాయుడు గారి కి దక్కుతుందని,కడప జిల్లా చాపాడు మండలం అయ్యా వారి పల్లె గ్రామ పంచాయితీ పరిధిలోని అయ్యవారి పల్లె, రామ దాసు పురం , తిమ్మయా పల్లెల్లో, సచివాలయ సిబ్బంది తో కలిసి పాల్గొన్న కడప జిల్లా పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి పి ముని శేఖర్ రెడ్డి తెలియ జేశారు, ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయితీ సర్పంచ్ రహంతుల్లా ఉప, సర్పంచ్ నాగన్న టీడీపీ నాయకులు వీరా రెడ్డి, రమణ రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

## –లబ్ధిదారులకు పెన్షన్లు అందజేస్తున్న బాలసుబ్రమణ్యం, శ్రీధర్ రెడ్డి



వీరబల్లి, సూర్య వాస్తవం : 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఈనెల నుండే రూ. 4000 పెన్షన్ మరియు గడిచిన మూడు నెలల కాలానికి పెంచిన 1000 రూపాయలు చొప్పున 3000 రూపాయలు కలిపి మొత్తం 7000 రూపాయలు సోమవారం వీరబల్లి మండలం ఓదివీడు మట్లి వీరబల్లి టౌన్ గ్రామాల్లో పెన్షన్ల కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం స్థానిక తెలుగుదేశం సీనియర్ నాయకులు తాటికుంట్ల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్ కార్యక్రమం నిర్వహించారు ఈ పెన్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజంపేట తెలుగుదేశం ఇంచార్జి సు గవాసి బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు , అనంతరం ఆయన పెన్షన్ దారులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్ దారులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడం జరిగిందని ఈ నెల నుండి 4 వేల రూపాయలు చొప్పున ఇస్తున్నామని వారికి తెలిపారు టెన్షన్ దారులు అందరూ ముఖ్యమంత్రి కి రుణపడి ఉండాలని తెలిపారు అనంతరం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ లు, కూటమి పార్టీ నేతలతో కలసి ఫించన్ ను లబ్ధిదారుల ఇంటికే వెళ్లి లబ్ధిదారుడుని శాలువా పూలమాలతో సత్కరించి సామాజిక భద్రత ఫించన్ రూ.7000, వికలాంగులకు రూ. 6000, శాశ్వతంగా బెడ్ మీద ఉండే వారికి రూ. 15000 అందజేశామన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో బాలసుబ్రమణ్యం గారిని శాలువాలు గజమాలలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మట్లి సర్పంచి నాగార్జున చారి సా నీ పాయి సర్పంచి నేతి ఆంజనేయులు సింగల్ విండో అధ్యక్షులు కల్లూరి రామ్మోహన్ రెడ్డి రెడ్డి అప్ప రెడ్డి ఆంజనేయులు రెడ్డి గ్రంధి వాడపల్లి రవి శంకర్ ఈడి గ పల్లె రమేష్ శ్రీధర్ రెడ్డి మరియు అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు, సర్పంచ్ లు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా పింఛన్లు పంపిణీ

## పేదల కళ్ళల్లో సంతోషం చూడడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం



గుంతకల్లు ప్రతినిధి( సూర్య వాస్తవం) : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 7000 రూపాయలు పెన్షన్ ఇస్తామ ని. చెప్పి ఏమాత్రం మాట తప్పకుండా ఒకటో తారీఖు పింఛన్లు పండగ చేస్తామని గతంలోని చెప్పారు అందులో భాగంగానే సోమవారం గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో పలువార్డులలో చంద్రబాబు. పవన్ కళ్యాణ్.చిత్రపటాలకు పాలాభిషేకం చేసి గుమ్మనూరు ఈశ్వర్ చేతులుగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు అనంతరం గుమ్మనూరు ఈశ్వర్. జిల్లా అధ్యక్షుడు. వెంకట శివ యాదవ్ మాట్లాడుతూ రాక్షస పాలన పోయి ఇప్పుడు ప్రజల కోసం పనిచేసే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది గనుక రాష్ట్రంలో ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ధి జరగడం కాయమన్నారు. ఎందుకంటే గత ప్రభుత్వం వైసీపీ అధికారంలోకి ఉన్నప్పుడు 1000 రూపాయలు పెన్షన్ పెంచడానికి నాలుగు సంవత్సరాలు పట్టింది కానీ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ పెంచుతానన్నాడు చెప్పిన మాట నెరవేర్చాడు ఇప్పుడే కాదు గతంలో ఎప్పుడు మేలు జరిగినా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే. ప్రజలకు. తెలుగుదేశం పార్టీతోనే మేలు జరుగుతుంది. ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా దశలవారుగా నెరవేర్చి తీరుతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ధనుంజయ.బిజెపి అధ్యక్షుడు అంజి నాయక్.ఆర్ఆర్ రమేష్.ప్రభాకర్ చౌదరి. గౌస్ పీరా. . కరూర్ శివశంకర్. మైనుద్దీన్.సుంకప్ప. నల్ల పోతుల శ్రీనివాసులు. బొమ్మ మోహన్.శ్రీరాములు. కుమార్. రంగస్వామి. మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేటి నుంచి కొత్త చట్టాలు అమలు



మదనపల్లి, సూర్య వాస్తవం : బాధితుడు ఇకపై నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ద్వారా జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేయొచ్చు. జీరో ఎఫ్ఐఆర్ ప్రకారం ఎవరైనా పోలీస్ స్టేషన్ పరిధితో సంబంధం లేకుండా ఎక్కడైనా ఫిర్యాదు చేయొచ్చు.అరెస్ట్ అయిన బాధితుడు ఆ విషయాన్ని తన స్నేహితులు, కుటుంబ సభ్యులు, బంధువులకు తన పరిస్థితి తెలియజేసే వీలుంటుంది. దీనివల్ల బాధితుడికి తక్షణసాయం లభించే వీలుంటుంది. అరెస్ట్ వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌తోపాటు జిల్లా ప్రధాన కేంద్రాల్లోనూ బహిరంగంగా ప్రదర్శిస్తారు. దీనివల్ల బాధితుల కుటుంబ సభ్యులు, స్నేహితులకు ముఖ్యమైన సమాచారం తెలిసే వీలుంటుంది. హేయమైన నేరాల్లో వీడియోగ్రఫీ తప్పనిసరి. దీనివల్ల దర్యాప్తులో నాణ్యత పెరిగే అవకాశం ఉంది. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల్లో దర్యాప్తు రెండు నెలల్లోనే పూర్తికావాలి. బాధిత మహిళలు, చిన్నారులకు ఉచితంగా ప్రాథమిక చికిత్స, వైద్య చికిత్స అందించాల్సి ఉంటుంది.. సమన్లను ఇకపై నేరుగా వెళ్లి ఇవ్వాల్సిన పనిలేదు. ఆన్‌లైన్‌లో పంపించవచ్చు. మహిళలపై నేరాల విషయంలో బాధితురాలి వాంగ్మూలాన్ని మహిళా మేజిస్ట్రేట్ ఎదుట నమోదు చేయాలి. వారు లేని పక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచాలి. . బాధితులతోపాటు నిందితులకు కూడా ఎఫ్ఐఆర్ కాపీ నకలును ఉచితంగా అందిస్తారు. పోలీస్ రిపోర్ట్, చార్జిషీట్, స్టేట్‌మెంట్లు, ఇతర డాక్యుమెంట్లను రెండువారాల్లో పొందొచ్చు. కేసు విచారణలో అనవసర ఆలస్యాన్ని నివారించేందుకు కోర్టులు గరిష్ఠంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరు చేయాలి.. సాక్షుల రక్షణ పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా అమలుచేయాలి.. అత్యాచార కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో ద్వారా పోలీసులు నమోదు చేయాలి. మహిళలు, దివ్యాంగులు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న వారితోపాటు 15 ఏళ్లలోపు పిల్లలు, 60 ఏళ్లకు మించి వయసున్నవారు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. వారు తాము నివసిస్తున్న చోటే పోలీసుల సాయం పొందొచ్చు.అన్నారు ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సినిమా

## 'సుధీర్ బాబు' హీరోగా సూపర్ నేచురల్ మిస్టరీ థ్రిల్లర్



వైవిధ్యమైన చిత్రాలతో అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న కథానా యకుడు సుధీర్ బాబు. నవ దళపతిగా అభిమానుల మన్ననలు అందుకుంటున్న ఈయన ఓ సూపర్ నేచురల్ మిస్టరీ థ్రిల్లర్‌లో నటించబోతున్నారు. ఇది భారీ బడ్జెట్ చిత్రంగా రూపొందనుంది. ఓ అద్భుత మైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఆడియెన్స్‌కి అందించేలా, లార్జర్ దేన్ లైఫ్ స్టోరీ లైన్‌తో ఇంతకు ముందెన్నడూ చూడని డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కబో తున్నఈ సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్‌కి ఎంతో ప్రాధ్యానత ఉంది. వెంట్ కళ్యాణ్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. జూన్ 14న విడుదలైన హరోంహర చిత్రంతో సుధీర్ బాబు రీసెంట్‌గా సక్సెస్ సాధించిన సంగతి తెలిసిందే. అందులో యాక్షన్ సన్నివేశాలు, గ్రిప్పింగ్ కథనంకు ప్రేక్షకుల నుంచి చాలా మంచి స్పందన వచ్చింది.రుస్తుం, టాయ్‌లెట్: ఏక్ ప్రేమ్ కథ, ప్యాడ్ మ్యాన్, పరి వంటి విజయవంతమైన చిత్రాలను అందించిన ప్రేరణ అరోరా సమర్పణలో ఇప్పుడు సుధీర్ బాబు చేయబోతున్ పాన్ ఇండియా సూపర్ నేచురల్ మిస్టరీ థ్రిల్లర్ చిత్రం రూపొందనుంది. త్వరలోనే చిత్ర యూనిట్‌తో బాలీవుడ్ హీరోయిన్ జాయిన్ కానుంది. త్వరలోనే మేకర్స్ ఆ వివరాలను తెలియజేస్తారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది శివరాత్రి సందర్భంగా మార్చిలో విడుదల చేయనున్నారు.లోతైన కథతో రానున్న ఈ చిత్రంలో కుట్ర, పన్నాగాలు కలగలిసిన చెడుకి, మంచి జరిగే యుద్ధంగా ఇండియన్ సినిమాల్లో ఓ మైల్ స్టోన్ మూవీలా బిగ్గెస్ట్ పాన్ ఇండియా చిత్రంగా ఇది తెరకెక్కనుంది. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ "నేను ఈ సినిమా స్క్రిప్ట్ నచ్చి ఏడాది పాటు టీమ్‌తో ట్రావెల్ అవుతున్నాను. డిఫరెంట్ కంటెంట్‌తో రూపొందనున్న ఈ సినిమాతో ప్రేక్షకల ముందుకు ఎప్పుడెప్పుడు వద్దామా అని చాలా ఆతృతగా ఎదురుచూస్తున్నాను. వరల్డ్ క్లాస్ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ప్రేక్షకులకు అందించటానికి ప్రేరణ అరోరా, ఆమె టీమ్ సభ్యులు ఎంతగానో కష్టపడుతున్నారు. ఇది ప్రేక్షకుల మనసుకు హత్తుకుంటుందనే గట్టి నమ్మకం ఉంది" అన్నారు. ప్రేరణ అరోరా, శివిన్ నారగ్, నిఖిల్ నంద, ఉజ్వల్ ఆనంద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మన పురాణాలతో అనుసంధానం చేయబడిన ఎన్నో రహస్యాలను ఇది వెలికి తీస్తుంది. ప్రేక్షకులకు ఈ సినిమా ఓ ప్రత్యేకమైన అనుభూతిని కలిగిస్తుంది. సినిమా ఫస్ట్ లుక్‌ను ఆగస్ట్ 15న విడుదల చేయనున్నారు.

## కల్కి చిత్రానికి ఆదరణపై నాగ్ ధన్యవాదాలు



ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ తెరకెక్కిం చిన 'కల్కి 2898 ఏడీ' ప్రభంజనం సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మంచి కలెక్షన్స్ సొంతం చేసుకుంటోంది. తాజాగా అమెరికన్ ఆడియన్స్‌కు దర్శకుడు కృతజ్ఞతలు చెప్పారు. ఓ ప్రత్యేక వీడియో విడుదల చేస్తూ.. సినిమాను ఆదరించినందుకు ధన్యవాదా లు తెలిపారు. 'మా నుంచి వచ్చే ప్రతి సినిమాకు అమెరికన్ ఆడియన్స్ చాలా సపోర్ట్‌గా నిలుస్తున్నారు. మంచి సినిమాకు అండగా ఉంటారు. అందరికంటే ముందుగా 'కల్కి'ని ఆదరించారు. వారి చిత్రంగా భావించి సపోర్ట్ చేశారు. మీ స్నేహితులను, బంధువులను కూడా కల్కికి తీసుకెళ్లండి. ఎందుకంటే ఇలాంటి సినిమాలు చాలా అరుదుగా వస్తుంటాయి. వీటిని బిగ్‌స్క్రీన్‌పై చూస్తే వచ్చే ఆనందం ఎప్పటికీ గుర్తుంటుంది. ఇప్పటికే థియేటర్లో చూసినవాళ్లు దీన్ని ఎక్స్‌పీరియన్స్ చేసుంటారు' అంటూ చిత్రాన్ని సపోర్ట్ చేస్తున్నందుకు నాగ్ అశ్విన్ థ్యాంక్స్ చెప్పారు. ఇక ఈ చిత్రం ప్రీ బుకింగ్స్ సేల్స్‌లోనే ఓవర్సీస్‌లో రికార్డులు సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా వసూళ్ల విషయంలో కల్కి అక్కడ మరో ఘనత సాధించింది. నార్త్ అమెరికాలో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా నిలిచింది. ఇప్పటివరకు 11 మిలియన్ డాలర్లు వసూలు చేసింది.

## ఓ ఆర్టిస్ట్ కోసం అంత మందీ అవసరమా?



ఆ మధ్య ఈ విషయాన్ని గురించి గట్టిగానే స్పందించారు నటి, నిర్మాత కృతి సనన్. అసలు అంత మంది ఎందుకు ఉంటారు? అంటూ కాస్త ఘాటుగానే ప్రశ్నించారు. ఆమె ఏమన్నారో తెలుసుకుందాం..మనతో ఎంత మంది ఉండాలనే విషయం మీద నటీనటులు ఓ నిర్ణయానికి రావాలంటూ మాట్లాడారు. మన చర్యలు హాస్యాస్పదంగా ఉండకూడదన్నది ఈ టాపిక్ మీద స్పందిస్తున్న ఆర్టిస్టుల నోటి నుంచి వస్తున్న మాట. "నటీనటులతో ఎంత మంది ఉంటున్నారన్న విషయం మీద ఓ అవగాహన ఉండాలి. నిర్మాతకు సెట్లో ఎంత ఖర్చవుతుందనే విషయం గురించి తెలిసి ఉండాలి. అలా కాకుండా ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తే వృథాగా ఖర్చుపెట్టిం చిన వాళ్లమవుతాం. దాని వల్ల ఎవరికీ ఉపయోగం ఉండదు" అని అన్నారు కృతి సనన్. ఇదే విషయం మీద లేటెస్ట్ గా స్పందించారు నటి, నిర్మాత లక్ష్మీ మంచు. ఆమె మాట్లాడుతూ "హాలీవుడ్ సెట్లో స్టార్లే కుర్చీలు లాక్కుంటారు. వారి పక్కన ఓ మేకప్ ఆర్టిస్ట్, ఓ హెయిర్ డ్రస్సర్ ఉంటారు.

# ఆరోగ్యం


## పిల్లల జుట్టుకి ఈ ఆయిల్స్ రాస్తే చక్కగా పెరుగుతాయి..



పిల్లల జుట్టుని చిన్నతనం నుంచే కాపాడాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా, వారి తలకి రాసే నూనెల దగ్గర్నుంచి వాడే షాంపూల వరకూ అన్నింటిని జాగ్రత్తగా ఎంచుకోవాలి. ఈ నేపత్యంలోనే వారి జుట్టుకి ఏయే నూనెలు హెల్ప్ చేస్తాయో తెలుసుకోండి. సన్ ఫ్లవర్ ఆయిల్..:ఈ నూనెలో ఎక్కువగా ఫ్యాటీ యాసిడ్, విటమిన్ ఇ ఉంటాయి. ఇవి పిల్లల జుట్టుకి పోషణని అందిస్తాయి. తలపై తేమని అలానే ఉంచుతాయి. ఆముదం.. ఆముదంలో ఎక్కువగా కండీషనింగ్ లక్షణాలు ఉంటాయి. పిల్లల తలకి దీనిని రాయడం వల్ల తేమ అంది జుట్టు బలంగా మారుతుంది. **గ్రేప్ సీడ్, అవకాడో ఆయిల్.. :** గ్రేప్ సీడ్ ఆయిల్‌లో ఫ్యాట్ ఉండదు. తేలిగ్గా ఉంటుంది. దీని వల్ల చర్మంలోకి త్వరగా ఇంకి పోతుంది. దీనిని పిల్లల స్కాల్ప్‌పై అప్లై చేసి మసాజ్ చేయడం మంచిది. అదే విధంగా, అవకాడోలో విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. దీనిని వాడడం వల్ల పిల్లల స్కాల్‌కి మాయిశ్చరైజేషన్ అంది జుట్టు స్పీడ్‌గా పెరుగుతుంది. **జోజోబా, ఆర్గాన్ ఆయిల్..:** జోజోబా ఆయిల్ స్కాల్ప్ నుంచి ఉత్ప త్తి అయ్యే నూనెల్లానే ఉం టుంది. ఇది పిల్లల చర్మాన్ని కాపా డడానికి, పోషకాలని అందించడా నికి సాయపడుతుంది. ఆర్గాన్ ఆయిల్‌లో యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్ ఎక్కువగా నిండి ఉంటా యి. దీనిని రాయడం వల్ల పిల్లల జుట్టుకి పోషకాలు అంది బలంగా మారుతుంది. బాదం, ఆలివ్ ఆయిల్..:బాదంనూనెలో విటమిన్ ఇ, ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉం టాయి. దీనిని అప్లై చేయడం వల్ల బేబి హెయిర్‌కి పోషణ, మెరుపు అందుతుంది. దీంతో పాటు చక్కగా పెరుగుతుంది. ఆలివ్ ఆయిల్‌లోనూ చక్కని గుణాలు ఉన్నాయి. ఇవి పిల్లల స్కాల్ప్‌ని హైడ్రేట్ చేసి కాపాడతాయి. పొడి చర్మాన్ని హైడ్రేట్ చేయడానికి కూడా హెల్ప్ చేస్తుంది. కొబ్బరినూనెలో మాయిశ్చ రైజింగ్ గుణాలు ఉన్నాయి. ఇది పిల్లల సున్నితమైన చర్మానికి చాలా అనుకులంగా ఉంటుంది. కాబట్టి, ఈ నూనె రాయొచ్చు. అయితే షాపుల్లో కొన్నది కాకుండా స్వచ్ఛమైన కొబ్బరినూనె అయితే మంచిదని గుర్తుపెట్టుకోండి.

## డ్రై ఫ్రూట్స్ ఇంట్లోనే ట్రై చేయండిలా.

డ్రైఫ్రూట్స్ చాలా హెల్దీ అయినప్పటికీ వీటిని కొందామంటే ఖరీదు ఎక్కువ. అలా డబ్బు పెట్టి కొనే బదులు ఇంట్లోనే ప్రిపేర్ చేసుకోవచ్చు. అందుకోసం ఏం చేయాలో తెలుసుకోండి. డ్రై ఫ్రూట్స్ చేసేందుకు ముందుగా పండ్లు ఎంచుకునేటప్పుడు వింటర్ ఫ్రూట్స్ సెలక్ట్ చేసుకోవాలి. ముఖ్యంగా బెర్రీస్‌ని తీసుకోండి. వీటిని ఎలా డ్రై చేయాలో తెలుసుకోండి. ఈ పండ్లు తాజాగా ఉండాలంటే వీటిని నిమ్మరసం కలిపిన నీటిలో కాసేపు నానబెట్టాలి. ఇందులోని ఆస్కార్బిక్ యాసిడ్ సహజ రంగుని కాపాడుతుంది. మీకు కనుక తీపిగా ఉండాలనుకుంటే వీటిని షుగర్ సిరప్‌లో వేసి కాసేపు ఉంచి తర్వాత బయటికి తీయాలి. ఇప్పుడు ఈ పండ్లని ఓ ప్లేట్‌లో ఉంచి ఎండలో పెట్టాలి. దుమ్ము, ధూళి పడకుండా పైన తేలికైన క్లాత్ ఉంచండి. అలానే ఈ పండ్లన్ని పూర్తిగా డ్రై అయ్యేంతవరకూ ఉంచండి.అదే విధంగా, వీటిని ఓవెన్‌లో కూడా పెట్టొచ్చు. ఓవెన్ తక్కువ సెట్టింగ్ పెట్టి బెర్రీస్ అందులో ఉంచి కాసేపు అలానే ఉంచండి. వీటిని మధ్యమధ్యలో బయటకి తీసి కలపండి. అలా డ్రై అయ్యేవరకూ ఉంచండి. వీటిని ఎయిర్ ఫ్రైయర్స్‌లోనూ డ్రై చేయొచ్చు. ఈ పండ్లని సరిగ్గా పొడి, తేమ లేని గాజు సీసాలో వాటిని స్టోర్ చేయండి. దీంతో అవి గట్టిగా మారతాయి. డ్రై ఫ్రూట్స్ స్టోర్ చేసే ముందు పూర్తిగా చల్లారనివ్వాలి. ఇలా ఆరిన తర్వాత స్టోర్ చేస్తే ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి.



# క్రీడలు

## మన అమ్మాయిలూ గెలిచేశారు




దక్షిణాఫ్రికాతో జరిగిన ఏకైక టెస్టు మ్యాచ్‌లో భారత మహిళల జట్టు 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. సోమవారం రెండో ఇన్నింగ్స్ (ఫాలోఆన్)ను 232/2 స్కోరుతో ఆరంభించిన దక్షిణాఫ్రికా.. 373 పరుగులకు ఆలౌటై భారత్‌కు 37 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ టార్గెట్‌ని టీమ్ఇండియా 9.2 ఓవర్లలో పూర్తి చేసింది. షఫాలీ వర్మ (24బి), శుభా సతీష్ (13) పరుగులు చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత జట్టు 603/6 రికార్డు స్కోరు సాధించి డిక్లేర్డ్ చేసింది. షెఫాలి వర్మ (205బీ 197 బంతుల్లో 23ఐ4, 8ఐ6) డబుల్ సెంచరీతో అదరగొట్టగా.. స్మృతి మంధాన మరోసారి సత్తాచాటింది. రిచా ఘోష్ (86బీ 90 బంతుల్లో 16 ఫోర్లు), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, జెమీమా రోడ్రిగ్స్ కూడా రాణించారు. ఆఫ్ స్పిన్నర్ స్నేహ్ రాణా (8/77) విజృంభణతో తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా.. 84.3 ఓవర్లలో 266 పరుగులకు ఆలౌటైంది. మారిజేన్ కాప్ (74), సునే లూస్ (65) మాత్రమే రాణించడంతో దక్షిణాఫ్రికా ఫాలోఆన్ ఆడింది. రెండో ఇన్నింగ్స్‌లో లారా వోల్వార్ట్ (122), సునే లూస్ (109) శతకాలు బాదగా.. నాడిన్ డిక్లెర్క్ (61) హాఫ్ సెంచరీ సాధించింది. దీంతో దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ ఓటమి నుంచి తప్పించుకుంది. రెండో ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లు స్నేహ్ రాణా 2, దీప్తి శర్మ 2, రాజేశ్వరి గైక్వాడ్ 2, పూజా వస్త్రాకర్, షఫాలీ వర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్ తలో వికెట్ పడగొట్టారు.

## ఇక నిరుద్యోగిని.. ఏమైనా ఉద్యోగాలున్నాయా?



భారత జట్టుకు పొట్టి ప్రపంచకప్‌ను అందించి కోచ్ పదవిని ఘనంగా ముగించాడు రాహుల్ ద్రవిడ్. ఎప్పుడూ గంభీరంగా కన్పించే అతడు.. ఫైనల్‌లో టీమ్ఇండియా గెలవగానే ఇతర ఆటగాళ్లతో కలిసి చిన్నపిల్లాడిలా మారిపోయాడు. జట్టుతో కలిసి సంబరాలు చేసుకున్నాడు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'ఇక నిరుద్యోగిని.. ఏమైనా ఉద్యోగాలుంటే చెప్పండి' అంటూ సరదాగా అన్నాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈ ఘన విజయం నుంచి ఎలా ముందుకుసాగనున్నారు అని రిపోర్టర్లు అడిగిన ప్రశ్నకు ద్రవిడ్ స్పందిస్తూ.. "ఈ ఆనందం నుంచి తేరుకుని ముందుకు సాగాలి. అయితే, వచ్చేవారం నుంచి నా జీవితంలో పెద్దగా మార్పేమీ ఉండదు. కాకపోతే ఇక నేను నిరుద్యోగిని.. ఇదొక్కటే తేడా" అని బదులిచ్చారు. 'మీ వద్ద ఏమైనా ఆఫర్లు ఉన్నాయా?' అంటూ విలేకరులను సరదాగా ప్రశ్నించాడు. టీమ్ఇండియా కోచ్‌గా మరికొంతకాలం కొనసాగాలని బీసీసీఐ కోరినా.. ద్రవిడ్ అందుకు తిరస్కరించాడు. దీంతో కొత్త కోచ్ కోసం ఇప్పటికే ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది. దీనిపై గతంలో రోహిత్ శర్మ మాట్లాడుతూ.. "కోచ్‌గా కొనసాగేలా ఆయనను ఒప్పించేందుకు ప్రయత్నించా. కానీ ఆయనకు చాలా కారణాలు ఉంటాయి కదా..! ఏదేమైనా ద్రవిడ్‌తో గడిపిన సమయం చాలా విలువైనది. నా తొలి అంతర్జాతీయ మ్యాచ్‌కు ఆయనే కెప్టెన్. టెస్టుల్లోనూ ఆయన సారథ్యంలో ఆడే అవకాశం లభించింది. ఆయన మాకు రోల్‌మాడల్" అని అన్నాడు. వెస్టిండీస్ వేదికగా 2007లో జరిగిన వన్డే ప్రపంచకప్ సమయంలో రాహుల్ ద్రవిడ్ సారథ్యంలోని టీమ్ఇండియా ఘోరంగా ఓడిపోయి గ్రూప్ దశ నుంచే నిష్క్రమించింది.

## ఆర్సీబీలోకి దినేశ్ కార్తిక్ రీఎంట్రీ.. కీలక బాధ్యతలు అప్పగించిన ఫ్రాంఛైజీ




గ్రేట్ ఫినిషర్‌గా పేరొందిన దినేశ్ కార్తిక్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. ఎన్నో మ్యాచ్‌ల్లో కీలక ఇన్నింగ్స్‌లు ఆడిన జట్టును గెలిపించిన డీకేకు ఆర్సీబీ కీలక బాధ్యతలు అప్పగించింది. వచ్చే ఐపీఎల్ సీజన్ (2025) నుంచి బెంగళూరుకు దినేశ్ కార్తిక్ బ్యాటింగ్ కోచ్, మెంటార్‌గా వ్యవహరించనున్నాడు. ఈ విషయాన్ని ఆర్సీబీ సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించింది. "మా వికెట్ కీపర్‌కు ఘన స్వాగతం. దినేశ్ కార్తీక్ సరికొత్త అవతారంతో ఆర్సీబీకి తిరిగివచ్చాడు. డీకే ఆర్సీబీ పురుషుల జట్టుకు బ్యాటింగ్ కోచ్, మెంటార్‌గా వ్యవహరిస్తాడు. క్రికెట్ నుండి అతడిని వేరు చేయొచ్చు. కానీ, క్రికెట్ అతడికి దూరం కాదు" అని ఆర్సీబీ ఎక్స్ (ట్విటర్)లో పోస్టు పెట్టింది. 2024 ఐపీఎల్ సీజన్‌లో బెంగళూరు ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమిచింది. ఆ మ్యాచ్ అయిన వెంటనే కార్తీక్ ఐపీఎల్ రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించాడు. అతను ఐపీఎల్‌లో బెంగళూరుతో పాటు కోల్‌కతా, ముంబయి ఇండియన్స్, గుజరాత్ లయన్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. 2024 సీజన్‌లో కార్తీక్ 15 మ్యాచ్‌లాడి 36.22 సగటుతో 326 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో మొత్తం 257 మ్యాచ్‌లాడి 4,842 పరుగులు సాధించాడు. ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన కొన్ని రోజులకే అన్నిరకాల పోటీ క్రికెట్‌కు కార్తిక్ గుడ్‌బై చెప్పేశాడు.

IRS PUBLICATIONS, 13-2-819-2, RAMBO RESIDENCE, RTC BUS STAND ROAD, SRINIVAS NAGAR, ANANTAPUR ANANTAPUR, ANDHRA PRADESH, 515001 GSTIN: 37AAJFI5233N1ZY TEL:7672042522 - EDITOR : M. IRSHAD BAIG - CELL - 918500425222.